# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 10, నవంబర్ 2023 | 16 పేజీలు


## ఆర్ఓ కార్యాలయాన్ని పరిశీలించిన

### ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

చండూరు, 9నవంబర్, ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గ ఆర్ఓ కార్యాలయాన్ని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ గురువారం సందర్శించారు. నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

2లో



# ఒక్కరోజే 64 నామినేషన్లు దాఖలు


- సూర్యాపేటలో 15 నామినేషన్లు
- కోదాడలో 17 నామినేషన్లు
- హుజూర్‌నగర్‌లో 15 నామినేషన్లు
- తుంగతుర్తిలో 17 నామినేషన్లు



ప్రభాతవార్త సూర్యాపేట: జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో గురువారం ఒక్కరోజే 64 నామినేషన్లు దాఖలైయ్యాయి. వివిధ పార్టీలకు చెందిన 55 మంది అభ్యర్థులు 64 నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. నేడు నామినేషన్లకు తుదిగడువు సూర్యాపేట నియోజకవర్గంలో వగ్గు వెంకన్న ఇండిపండెంట్‌గా రెండు నామినేషన్లు, బిఆర్ఎస్ నుండి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి నామినేషన్ వేశారు. కాంగ్రెస్ నుండి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, బిజెపి నుండి సంకినేని వెంకటేశ్వర్‌రావు నామినేషన్లు వేశారు. బొల్ల కరుణాకర్ ఇండిపండెంట్‌గా, చెరుకు కిరణ్‌కుమార్ ధర్మ సమాజ్‌పార్టీ నుండి, మచ్చ వీరకుమారి ధర్మసమాజ్ పార్టీ నుండి నామినేషన్లు వేశారు. బండారు నాగరాజు ఇండిపండెంట్‌గా నామినేషన్ వేశారు. పటేల్ రమేష్ నుండి కాంగ్రెస్ పార్టీ నుండి, ముషం రవికుమార్ కాంగ్రెష్ తరపున నామినేషన్ వేశారు.

వివరాలు 2లో..






## హుజుర్‌నగర్‌లో నామినేషన్ల సందడి



కార్యకర్తల భారీ ర్యాలితో సైదిరెడ్డి....

సాదాసీదాగా ఉత్తమ్, పిల్లుట్ల రఘు వేసిన నామినేషన్

మీడియాతో మాట్లాడిన సైదిరెడ్డి, ఉత్తమ్

హుజుర్‌నగర్(గరిడేపల్లి) నవంబర్ 9 ప్రభాతవార్త : హుజుర్‌నగర్ నియోజకవర్గంలో గురువారం ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేయడంతో పట్టణమంతా సందడిగా మారింది. భారీ ర్యాలితో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ వేయగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐఎఫ్‌బి కి చెందిన అభ్యర్థి పిల్లుట్ల రఘు సాదాసీదాగా నామినేషన్లు దాఖలు చేశారు.



## భువనగిరి ఖిల్లాపై మూడోసారి గులాబీ జెండాను ఎగరవేద్దాం



8

అభివృద్ధిని సాధించుకుందాం, ఆదర్శంగా నిలుద్దాం

నామినేషన్‌కు భారీ భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

నామినేషన్ కార్యక్రమం అనంతరం జరిగిన సభలో పైళ్ల పిలుపు

## ఆలేరులో ఐలయ్యను గెలిపిస్తే నేను సీఎం ఐనట్టే

: కోమటిరెడ్డి వెంకటరెడ్డి



2

## చెవిటి మూగ, అంధుల ఓటు హక్కులపై ప్రత్యేక తర్ఫీదు

శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు



16

# హుజుర్‌నగర్‌లో నామినేషన్ల సందడి

మొదటి పేజీ తరువాయి

నామినేషన్లు వేసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు.

**గల్లీలో ఉండే సైదిరెడ్డి కావాలా....ఢిల్లీలో ఉండే ఉత్తమ్ కావాలా... - ఎమ్మెల్యే సైదిరెడ్డి**



ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజ లకు శ్రీరామరక్ష అన్నారు. బిఆర్ఎస్ పార్టీని మళ్లి గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో తనని ప్రజలు గెలిపించారని, ఈఎన్నికల్లో కూడా మళ్లి అంతే మెజార్టీతో ప్రజలు గెలిపించేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. స్థానికంగా ఉండి పిలిస్తే పలికే సైదన్న గెలిస్తేనే తమకు న్యాయం జరు గుతుందని నియోజకవర్గ ప్రజలంతా భావిస్తున్నారని తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలవబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడు తప్ప కనిపించని కాంగ్రెస్ నాయకులు కావాలా....ఎప్పుడు అందుబాటులో ఉంటు స్థానికుల సమస్యలను తీర్చే సైదన్న కావాలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ప్రతిరోజు జనం మధ్య ఉంటానని, కాంగ్రెస్ నాయకులు మాత్రం ఎపుడు ఢిల్లీలో మకాం వేస్తారని పైరవీలు, బ్రోకర్లపై ఆధారపడే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఢిల్లీ నుంచి ఏం లేకుండా వచ్చి గత ఎన్నికల సమయంలో కారు బ్యానెట్‌లో 4కోట్లు రూపా యలను ఎలా తగలబెట్టారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోవద్దని, సంక్షేమం కావాలంటే బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు.

**50వేల మెజార్టీ కంటే తక్కువ వస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా - ఎంపి ఉత్తమ్**



ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ వేసిన అనంతరం మీడియా పాయంట్ వద్ద మాట్లాడారు. ఈ ఎన్నికల్లో నీతికి, నిజా యితికి అవినీతికి దౌర్జన్యానికి మధ్య జరుగుతున్న పోటి అని అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో తన విజయం ఖాయమని, 50వేల మెజార్టీ కంటే తక్కువ వస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని మరోమారు స్పష్టం చేశారు. హుజుర్‌నగర్ నియోజక వర్గాన్ని ప్రగతిపథంలో నడిపిస్తామని తెలిపారు. తాను విజయం సాధిస్తే నియోజకవర్గ ప్రజలకు రాజకీయాలకు, కులమత వర్గ విభేదాలకు అతీతంగా అందరికి సహాయం చేస్తానని తెలిపారు. నీతి నిజాయతీతో క్రమశిక్షణతో, చిత్తశుద్దితో రాజకీయాల్లో ముందుకు కొనసాగుతామని తెలిపారు. హుజుర్‌నగర్ నియోజకవర్గంలో నాలుగు సంవత్స రాలుగా దోపిడి వ్యవస్థ, దౌర్జన్యం, అక్రమార్జన రాజ్యం ఏలుతుందని, దీంతో దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మేడిగడ్డ ప్రాజెక్టు నుంచి హుజుర్‌నగర్ నియోజకవర్గం వరకు అక్కడ కెసిఆర్, ఇక్కడ సైదిరెడ్డి దోచుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో సైదిరెడ్డిని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ వీస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వం పని అయిపోయిందని బైబై కెసిఆర్, బైబై సైదిరెడ్డి అంటు ముగించారు.

## ఆర్‌ఓ కార్యాలయాన్ని పరిశీలించిన

### ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

మొదటి పేజీ తరువాయి

అనంతరం మరియా నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఓపిఓలకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి, ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలని , విధులపై ఓపిఎలకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా వారిని విధులపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున మొదటి పోలింగ్ అధికారి ఓటరు పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చిన ఓటరు గుర్తింపుకు ఎపిక్ కార్డు, ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డులు చెక్ చేసి ఓటరు జాబితాలో మార్క్ చేయాలన్నారు. రెండవ పోలింగ్ అధికారి ఓటర్ల రిజిస్టరలో ఓటరు వివరాలు నమోదు చేస్తూ ఎడమ చూపుడు వేలిపై ఇంక్ మార్క్ వేసి స్లిప్ జారీ చేయాలని , వేలిముద్ర,లేదా సంతకం తీసుకోవాలని సూచించారు. మూడవ పోలింగ్ అధికారి స్లిప్ చెక్ చేసి కంట్రోల్ యూనిట్‌లో బ్యాలట్ బటన్ నొక్కి ఓటరు ఓటు వేయడానికి అనుమతి ఇస్తారని తెలిపారు. టెండర్ ఓటరు గురించి అవగాహన కల్పించారు.తొలుత చండూరు ఉడుతాలపల్లి ఎస్ఎస్ టి చెక్ పోస్టును తనిఖి చేసి, రిజిస్టర్‌లను చెక్ చేశారు.

## తనిఖీలు పకడ్బందిగా నిర్వహించాలి: ఎస్పీ అపూర్వరావు



**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 9:** ఎన్నికల నిర్వహాణలో చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలు పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు అధికారులను అదేశించారు. గురువారం నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని పులిమామిడి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సిబ్బంది, అధికారులు బాధ్యతగా వ్యవహారించాలని చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహించే సమయంలో వీడియో సర్వేలెన్స్ టీం అధికారులు తనిఖీలను వీడియో రికార్డింగ్ చేయాలని నగదు మద్యం తదితర ఓటర్లను ప్రలోభపెట్టే అంశాలు తరలింపు జరగకుండా ప్రతి వాహన్నా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులను అదేశించారు.

# ఒక్కరోజే 64 నామినేషన్లు దాఖలు

మొదటి పేజీ తరువాయి



కొత్తపల్లి రేణుక ఇండిపండెంట్‌గా, వట్టే జానయ్యా బిఎస్‌పి నుంచి నామినేషన్లు వేశారు. నారాయణదాసు నర్సింహ్మాచారి ఇండిపండెంట్‌గా, వట్టే రేణుక ఇండిపండెంట్‌గా నామినేషన్ వేశారు. కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి నల్లమాద పద్మావతిరెడ్డి రెండు నామినేషన్లు దాఖలు చేశారు. సుంకరి లింగారెడ్డి ఇండిపండెంట్‌గా రెండు నామినేషన్లు వేశారు. ఇనుగుర్తి వెంకటరమణ ఇండిపండెంట్‌గా, మేకల సతీష్‌రెడ్డి జనసేనా పార్టీ నుండి నామినేషన్ వేశారు. ఏపూరి సోమయ్యా ఎంసిపిఐ(యు) నుండి నామినేషన్ వేశారు. తండు ఉపేందర్, గంగిరెడ్డి కోటిరెడ్డి, మురళి కందుల, సరసాని సుధాకర్‌రెడి ఇండిపండెంట్‌గా నామినేషనే వేశారు. షేక్ అబ్దుల్ మాలిక్ భారత చైతన్య యువజన పార్టీ, మట్టిపల్లి సైదులు సిపిఎం నుండి నామినేషన్ వేశారు. కొమ్ము రమేష్, గునగంటి సైదులు, పచ్చిపాల రామకృష్ణయాదవ్ ఇండిపండెంట్‌గా నామినేషన్ వేశారు. డాక్టర్ మల్లేబోయిన ఆంజనేయులు ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ నుండి నామినేషన్లు వేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్ రెండు నామినేషన్లు దాఖలు చేశారు. కడియం సుహాసిని ఇండియా ప్రజాబంద్ పార్టీ నుండి , కడియం రామచంద్రయ్య బిజెపి నుండి దాసరి బాలస్వామి ధర్మసమాజ్ పార్టీ నుండి నామినేషన్ వేశారు. బాషాపంగు భాస్కర్ కా ంగ్రెస్, ఇండిపండెంట్‌గా రెండు నామినేషన్లు వేశారు. కొండేటి మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నుండి నరసింహ సిరిపంగు బహుజన రిపబ్లిక్ సోషలిస్టు పార్టీ నుండి నామినేషన్లు వేశారు. ఉడుగు సిద్దార్థ ఇండిపండెంట్‌గా, మోత్కుపల్లి నర్సింహులు కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్లు వేశారు. బొళ్ల కిరణ్‌కుమార్ తెలంగాణ రిపబ్లిక్ పార్టీ నుండి రవి వడ్డేపల్లి కాంగ్రెస్ నుండి రెండు నామినేషన్లు దాఖలు చేశారు. అరవింద్ కుమార్ సిరిపంగి నుండి ఇండిపండెంట్‌గా నామినేషన్ వేయగా మందుల సామేలు కాంగ్రెస్ పార్టీ నుండి యాతాకుల శేఖర్ ఇండిపండెంట్‌గా నామినేషన్ వేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నుండి శానంపూడి సైదిరెడ్డి రెండు నామినేషన్లు వేశారు. కర్నాటి వెంకటేశ్వర్‌రెడ్డి ఇండిపండెంట్‌గా వస్కూల సైదమ్మ ఎంసిపిఐ(యు) నామినేషన్ వేశారు. నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్లు వేశారు. కిషోర్ కుమార్ చిల్క కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్ వేయగా పిలుట్ల రఘు ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ నుండి రాపోలు నవీన్‌కుమార్ బిఎస్‌పి నుండి నామినేషన్లు దాఖలు చేశారు. చీపూరి లీలావతి ఇండిపండెంట్‌గా నామినేషన్ వేశారు. ఆరెండ్ల జ్యోతి ధర్మసమాజ్ పార్టీ నుండి పినాని సంపత్‌కుమార్ ఇండిపండెంట్‌గా నామినేషన్ వేశారు. లావణ్య పిల్లలమర్రి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా, సాంబశివగౌడ్ యువతులసి పార్టీ నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో 15 నామినేషన్లు, కోదాడ నియోజకవర్గంలో 17 నామినేషన్లు, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 15 నామినేషన్లు, తుంగతుర్తి నియోజకవర్గంలో 17 నామినేషన్లు దాఖలైనట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీకి మరో షాక్

### నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామా

### రవీంద్రకుమార్ నివాసం వద్ద సందడి



**దేవరకొండ, 9నవంబర్, ప్రభాతవార్త:** వరస రాజీనామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో మరోసారి గట్టి షాక్ తగులుతోంది. గురువారం డిండి మండలం నుంచి 2వేల కుటుంబాలు , పిఏపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 20వేల కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ పదవులతోపాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి మూకుమ్మడిగా బిఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన నివాసం వద్ద భారీగా పార్టీలో చేరారు. దీంతో ఆయన నివాసం సందడి నెలకొంది. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్, వడ్త్యా రమేష్ నాయక్, నేనావత్ కిషన్ నాయక్, రామావత్ జగన్ లాల్ నాయక్, పలువురు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వం విజయం సాధించడం ఖాయం

### – పొనుగోడులో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

*గరిడేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం మూడవసారి విజయం సాధించటం ఖాయమని, హుజుర్‌నగర్‌లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మరో సారి అఖండ విజయం సాధించడం ఖాయమని మండల బిఆర్ఎస్ మాజీ అధ్య క్షులు జోగు అరవిందరెడ్డి అన్నారు. గురువారం పొ నుగోడులో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కెసిఆర్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను శానంపూడి సైదిరెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్య క్రమాలను ప్రజలకు వివరిస్తు అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పొనుగో డు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తించి అభివృద్ధి చేసిన సైదిరెడ్డికి ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ డిసి ఛైర్మన్ సుందరి బసవయ్య, మాజీ సర్పంచులు బిల్లా సత్య నారాయణ, నందిపాటి సైదులు, ఎంపిటిసి రాంసైదులు, సుం దరి



శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు అంజి, రైతు సమన్వయ అధ్యక్షులు అనంతు చంద్రయ్య, వెంకటేశ్వర్లు, కటకం గోపయ్య, కుర్రి వెంకన్న, సాగ్రా ట్ మల్లయ్య, రాంబాబు, వీరప్రసాద్, భూషయ్య, ఉపేందర్, కార్తీక్, సాయి, నందిపాటి సైదులు, ఫకీర్, పిచ్చయ్య, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో మరోసారి విరుచుకు పడ్డ వర్షం

### – నేల పాలయిన వరిపంట

*గరిడేపల్లి,నవంబర్ 9 ప్రభాతవార్త*



గరిడేపల్లి మండలంలో బుధవారం రాత్రి మరోసారి అకాల వర్షం విరుచుకుపడింది. మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేం ద్రమైన గరిడేపల్లిలో సుమారు గంటసేపు ఈదురు గాలులతో కురిసిన వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. అందరికి అన్నం పెట్టే అన్నదాతపై ప్రకృతి కన్నెర్ర చేయటంతో వేలాది ఎకరాల పంట నేలకొరిగింది. రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షాన్ని మరిచిపోక ముందే మరోసారి భారీ వర్షం కురవటంతో నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. రెండు మూడు రోజుల్లో పంట చేతికొస్తుందనే సమయంలో వర్షం కురిసి పంటను నేలపాలు చేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది సన్నచిన్నకారు రైతులు వర్షంతో నేలకొరిగిన పంటను చూసి కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. సాగునీరులేక, కరెంటు సహాయంతో అడపాదడపా కురిసిన వర్షాలతో, బోర్ల నీటితో ఈసారి అనేక కష్టాలు పడి పంటను సాగుచేస్తే తీరా పంట చేతికొచ్చే సమయంలో ఇలా జరిగిందని రైతులు బాధపడు తున్నారు. నేలకొరిగిన పంటను కోస్తే ఖర్చు తడిసి మోపెడు కావటమే కాక తడిసిన పంటను కొనేవారు కూడా ఉండరంటు కొంతమంది రైతులు నేలకొరిగిన పంటను అలాగే వదిలివేస్తున్నామని దీంతో ఈసారి పంట చేతికి రాకపోగా పెట్టిన పెట్టుబడి, చేసిన కష్టం అంతా వృదా అయ్యిందని వాపో తున్నారు. ప్రభుత్వం జరిగిన నష్టాన్ని గుర్తించి వెంటనే పంటలు వేసి నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం అందిస్తే సన్న,చిన్నకారు రైతులకు కాస్త ఊరట కలుగు తుందని రైతులు కోరుతున్నారు. మండల వ్యవసాయ అధికా రులు నష్టపోయిన పంటలను సంబంధించిన రైతుల వివరాలను సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రైతులు కోరుతున్నారు.

## మైసమ్మ ఆలయంలో కూసుకుంట్ల ప్రత్యేక పూజలు

*చౌటుప్పల్, నవంబర్ 9 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం తన బి–ఫారంలను అమ్మవారి వద్ద పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా ఎల్లగిరి గ్రామంలో జాతీయ పహదారి పక్కనే ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వాహన ర్యాలీతో కలిసి చండూరుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో గీత కార్పోరేషన్ ఛైర్మన్ పల్లె రవికుమార్, చింతల దామోదర్‌రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్, వెంకటేశం యాదవ్, జెజె.రెడ్డి, కృష్ణ, పర్వతాలు, యాదగిరి,



రిక్కల సత్తిరెడ్డి, తాడూరి పరమేష్, ఎల్లగిరి సర్పంచు గుర్రం కొండయ్య, కంకల కృష్ణ, శివారెడ్డి తదితరులున్నారు.

## భారీ ర్యాలీతో నామినేషన్‌కు వెళ్లిన బిజెపి అభ్యర్థి చల్లమల్ల

*చౌటుప్పల్, నవంబర్ 9 ప్రభాతవార్త*



రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌లో భాగంగా గురువారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డితో కలిసి దామెరలోని క్యాంపు కార్యాలయం నుంచి భారీ మోటార్ వాహణ ర్యాలీతో చండూరుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడాలి

*చౌటుప్పల్, నవంబర్ 9 ప్రభాతవార్త*

రానున్న అసెంబ్లీ ఎన్నికలోల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం పాటుపడాలని బాలు మహేందర్ అన్నారు. తాళ్లసింగారంలో బూత్ కార్యాలయాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల స్టిక్కర్లను ఆవిష్క రించారు. ఇంటింటికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, ఊదరి నర్సింహా, దొనకొండ కృష్ణ, మట్టుపల్లి శ్రీశైలం, కొసనం భాస్కరరెడ్డి, దొనకొండ బాలయ్య, మారుపాక అబ్బయ్య, కృష్ణ, పరమేష్, సుక్క నరసింహా, బొండు ప్రవీణ్, రాజు తదితరులున్నారు.



## నోముల భగత్ సెంటిమెంట్

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 9:*



నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ గురువారం నామినేషన్ వేయడానికి ముందు వారి స్వగ్రామం నకిరేకల్ నియోజకవర్గంలోని పాలెంలో ఉన్న దివంగత నేత నోముల నర్సింహయ్య సమాదిని కుటుంబ సభ్యులతో సందర్శించి నివా ళులర్పించారు. గత ఉప ఎన్నికల సందర్భంలో కూడా నామినేషన్‌కు ముందు తన తండ్రి సమాది దగ్గరకు మెళ్లి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు హారతులతో దివించగా నిడమనూరులోని అర్‌వో కార్యాలయానికి వెళ్లి నామినేషన్‌ను దాఖలు చేశారు.

## అర్థిక సహాయం అందజేత

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 9:*



హాలియా మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన బైరు శేఖర్ ప్రమాదవశాత్తు పక్షవాతానికి గురై బాధపడుతుంటే విషయం తెలుసుకున్న బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గురువారం పరామర్శించి అర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా అరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో షేక్ ముస్తాఫ్, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, ఇస్త్రం లింగస్వామి పాల్గోన్నారు.

## లింగబసవేశ్వర స్వామి ఆలయంలో పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు

*బీబీనగర్, నవంబర్ 9 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ నియోజవకర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడి ్డ గురువారం పడమటి సోమారంలోని శ్రీశ్రీశ్రీ లింగ సబవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేసన్ పత్రాలను దాఖలు చేయడానికి వెళ్తున్న సమయంలో ప్రతి ఎన్నికల్లో మాదిరిగా ఆనవాయితీగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కో–ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్, నాయకులు గోళి పింగల్‌రెడ్డి, గాదె నరేందర్‌రెడ్డి, ఆల్వ మోహన్‌రెడ్డి, వీరారెడ్డి, గాదె కవిత తదితరులున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్న సుంకర అజయ్ కుమార్

-సమిష్టిగా పార్టీ గెలుపు కృషి చేయాలి

-మల్లన్న గెలుపు పెదవాడి అభివృద్ధికి మలుపు

-అవకాశవాద రాజకీయ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపు

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండలం కేంద్రంలో స్థానిక చిల్లంచర్ల రామనాధం ఆవరణంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కోదాడ నియోజకవర్గ నాయకుడు సుంకర అజయ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోదాడ నియోజక వర్గంలో బొల్లం మల్లయ్య యాదవ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గత ఐదు సంవత్సరాల నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల్ని పరిష్కరిస్తూ ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని వారు దిశ నిర్దేశం చేస్తూ కొనసాగించుస్తున్నారు అన్నారు. కొంతమంది అవకాశవాదులు పార్టీలోకి వచ్చి పదవులు తీసుకొని ఎన్నికల సమయంలో పార్టీని వదిలిపెట్టి పక్క పార్టీలకు పోయిన ఎలాంటి నష్టం లేదు అన్నారు. నాయకులు మారినంత మాత్రన ప్రజలు మారలేదు అని, ఈ పరిపాలనలో శ్రీరాముని పరిపాలన జరిగినట్టుగానే కేసీఆర్ పరిపాలన ఈ రాష్ట్రంలో దిగ్విజయంగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గ పర్యటన చూస్తే ఎక్కడి అక్కడ ప్రజలు బ్రహ్మరథం పడు తున్నారు. నిన్న నామినేషన్ సాదాసీదాగా నామినేషన్ కూడా అభిమానులు తండోపతండలుగా వచ్చి సంఘీభావం తెలిపారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో తిరుగుతూ సంతలో పశువులను కొన్నట్టు కొంటూ ప్రలోభాలకు గురిచేస్తూ పార్టీ కండువాలు కప్పుతున్న కొంతమంది రాబోయే ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పాలని కోరాడు. నేడు స్వచ్ఛందంగా కార్యాలయాలకు వచ్చి ఎమ్మెల్యే అభిమానంతో బీఆర్ఎస్ పార్టీ చంద్రశేఖర రావు నాయకత్వంలో బహుజనులు అనేక వర్గాల ప్రజలు నేడు పార్టీలో చేరుతున్నారుని, ఏదేమైనా విజయం తధ్యం, దానిలో మునగాల మండలంలో కూడా ప్రజలు గతంలో గెలిపించిన విధంగానే మండలంలో కూడా నాయత్వం, పెన్షన్ దారులు, రైతులు, రైతుబంధు లబ్ధిదారులు స్వచ్ఛందంగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఉద్యోగస్తులు, కార్మికులు, కర్షకులు అని వర్గాలకు సముచితమైన స్థానం కల్పింస్తామాని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తోగర్ రమేష్, స్థానిక సర్పంచ్ చింతకాయల ఉపేందర్, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తొగర్ సీతారాములు, కష్ణ సాగర్ సర్పంచ్ లింగారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు కొల ఉపేందర్‌రావు, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గోపిరెడ్డి నాగిరెడ్డి, సోమపంగు సైదులు, శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గొండ్రియాలలో బీఆర్ఎస్ నూతన కార్యాలయం ప్రారంభం

-ఇంటింటికి ఎన్నికల ప్రచారం

అనంతగిరి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు వద్దబోయిన మురళి ప్రారంభించారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను గడపగడపకు తిరిగి వివరించారు. నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడు బొల్లం మల్లయ్య యాదవ్‌ను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయని, లబ్ధి పొందిన ప్రతివారు ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాగి యాకోబు, స్థానిక సర్పంచ్ నెల్లూరి లీలావతి బాబు, ఎంపీటీసీ మన్నెం కృష్ణవేణి హరీష్, సింగిల్ విండో చైర్మన్ నెల్లూరు ఉషరాణి హనుమంతరావు, యూత్ అధ్యక్షుడు గంగూరి సంతోష్, దేవాదాయ శాఖ చైర్మన్ గంగూరి శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఉత్తమ్ పద్మావతిరెడ్డి

అనంతగిరి ప్రభాతవార్త:



అనంతగిరి మండలం లక్కవరం గ్రామం నుండి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బుర్ర నర్సిరెడ్డి, గ్రామ సర్పంచ్ కూరపాటి భూపతి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన కుటుంబాలు మాజీ సర్పంచ్ తీగుళ్ల రామారావు, మాజీ సర్పంచ్ కుమ్మరి ముక్కంటి, కూరపాటి అచ్చయ్యా, కుమ్మరి ఏడుకొండలు, పిల్లి జానయ్యా, పాలిపాటి జైపాల్, వెనుగంటి రఘుపతి, గోపి మందా రవి, కర్లపూడి రాజేష్, కూరపాటి వినోద్, ఎస్‌కే.యాకూబ్, కుమ్మరి రవి, కుమ్మరి సురేష్, కూరపాటి రామయ్యా, మంద వెంకటేశ్వర్లు, పాలపాటి నాగరాజు, మందా గోపయ్యా, పాలపాటి బాబు, కూరపాటి దావీదు, పిల్లి నాగేశ్వరరావు, పాలపాటి బాల తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో 10 నామినేషన్లు దాఖలు

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

కోదాడ నియోజకవర్గం సంబంధించి గురువారం 10 నామినేషన్‌లు దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యనారాయణ తెలిపారు. మొత్తంగా గురువారం వరకు 25 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆయన తెలిపారు. గురువారం నలమాద పద్మావతి రెడ్డి(కాంగ్రెస్), మేకల్ సతీష్ రెడ్డి(జనసేన), ఏపూరి సోమయ్య(సీపీఎం), మట్టిపల్లి సైదులు(సిపిఐ), సుంకర లింగారెడ్డి(స్వతంత్ర), ఇనుగుర్తి వెంకటరమణ(స్వతంత్ర), కందుల మురళి(స్వతంత్ర), కందుల మురళి(స్వతంత్ర), కొమ్ము రమేష్(స్వతంత్ర), గుణగంటి సైదులు(స్వతంత్ర), మట్టిపల్లి సైదులు(సిపిఎం) తదితరులు నామినేషన్‌లను దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.

## గ్రామస్తుల ఆర్థిక సహాయం

నడిగూడెం నవంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని చెన్నకేశవపురం గ్రామానికి చెందిన పి.మానస అనారోగ్యానికి గురవటంతో చికిత్స నిమిత్తం గ్రామస్తులు,బంధువులు, మిత్రులు ముందుకొచ్చి గురువారం ఆర్థికసహాయం చేశారు. 2లక్షల 40వేల రూపాయలను మానస భర్త నరేష్‌కు అందచేశారు. వైద్య పరీక్షల కోసం డబ్బులు అవసరం ఉండటంతో గుర్తించిన గ్రామస్తులు విరాళాలు సేకరించి ఆర్థికసహాయం అందించడంతో వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నడిగూడెం నవంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని రామచంద్రాపురం,వల్లాపురం గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కోదాడు కాంగ్రెస్ అభ్యర్థి నల మాద పద్మావతిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తు ప్రచారం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటి కార్డులను ప్రచారంలో భాగ ంగా ప్రజలకు వివరించారు. కోదాడు లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిపంచాలని కోరారు. వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరుతు న్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్ట నాయకులు వల్లపురెడ్డి సురేందం రెడ్డి, పల్లా వెంకటరెడ్డి, కిన్నెర నాగయ్య, నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారంలో విఫలం

నడిగూడెం నవంబర్ 9 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారంలో విఫలమైందని కోదాడు నియోజకవర్గ ఇండిపెండింట్ అభ్యర్థి బెల్లంకొండ నవీన్ అన్నారు. స్థానికంగా ఆయన గురువారం మాట్లాడుతు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులు, యువకులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. నిరుద్యోగ భృతి ఇస్తానని ఇచ్చిన హామి అమలుచేయాలేదన్నారు. పేపర్ల లీకేజితో పరీక్షలు వాయిదా పడుతు వచ్చాయన్నారు. రా ష్ట ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మభ్యపెట్టిందన్నారు.

## కోదాడలో ఉత్తమ్ పద్మావతి నామినేషన్

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నల్లమల పద్మావతి రెడ్డి గురువారం తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ్నపకటించిన ఆరు గ్యారెంటీలను సక్రమంగా అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పరిపాలనతో విసిగి వేసారిన ప్రజలు కాంగ్రెస్ పాలనకై ఎదురుచూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో కోదాడ నియోజకవర్గంలో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, వార సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చన

నార్కట్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త



ఇటీవలి స్థాపించబడిన కక్కిరేణి గ్రామ పంచాయితీ, తుమ్మలగూడెం,మాండ్ర గ్రామాల శివారులోని స్వర్ణగిరిలో శ్రీ మహాలక్ష్మిదేవి అమ్మవారి దేవస్థానములో ఈ నెల 10వ తేదీన లోక కళ్యాణం, లక్ష్మీ కటాక్షం కొరకు వేద పండితులు కారంపూడి నర్సింహ్మాచార్యుల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ రామదాసు సేవా సమితి అధ్యక్షుడు ఉంద్ర లింగారెడ్డి మరియు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

## నకిరేకల్లో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి నామినేషన్

నకిరేకల్, నవంబర్ 9, ప్రభాతవార్త



నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చెరువుగట్టులో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నార్కట్పల్లిలో వారి నివాసంలో పూజా కార్యక్రమంచేసి తన కుమార్తె చేతుల మీదుగా నామినేషన్ పత్రాలు స్వీకరణ అనంతరం నకిరేకల్ ఆర్వో ఆఫీస్కు చేరుకొని నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, గొర్రెల,మేకల పెంపకందారుల కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోవాలంటూ రాస్తారోకో

రామన్నపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండలంలోని ఇంద్రపాలనగరంలో ఆత్మహత్యకు పాల్పడిన కంబాలపల్లి మల్లేష్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గురువారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఎస్సై అనుసరించిన విధానాల వల్లే మా కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. మేమిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు కల్పించుకొని మీరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారు విరమించారు.

## దీపావళి పటాసుల షాప్లకు అనుమతులు ఇవ్వాలి

డిండి, నవంబర్ 9, ప్రభాతవార్త

భారతదేశమంతా కన్నుల పండుగల నిర్వహించుకునే అతిపెద్ద హిందూ పండుగలలో ఒకటైన దీపావళి పండగ అంటేనే బాణాసంచా కాల్చడముతో ప్రారంభం అవుతుందని, కానీ బాణ సంచా విక్రయించే విక్రయదారులకు అనుమతి ఇవ్వమంటూ, జనలు లేని ప్రదేశంలో పెట్టుకోవాలి అని ఉచిత సలహాలు ఇస్తుంది పోలీస్ శాఖ అని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు గాయాల రాఘవేంద్ర అన్నారు. ఈమేరకు గురువారం డిండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలోని బిఆర్ఎస్ ప్రభుత్వం హిందువుల పండుగలపై ఆంక్షలు విధిస్తూ ఒకవేళ ఎవరైనా అమ్మితే వారిపై కేసులు మోపుతామని పోలీసు వారు హెచ్చరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మందికి ఉపాధిని కల్పించే పండుగ దీపావళి, హైకోర్టు నుంచి గాని ఎక్కడి నుంచి కాని పై అధికారుల నుంచి ఎటువంటి ఆంక్షలు ఆదేశాలు లేకుండానే నియంత్రిస్తున్నారు కేవలం హిందువుల పండుగలపై, ఈ వ్యాపారం పై ఆధారపడ హిందూ కుటుంబాల పై కక్ష సాధించడం లాగా భావిస్తున్నామని, తక్షణమే ఆంక్షలు తీసి వేసి పోలీస్ వారు సహకరించాలని రాఘవేంద్ర విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్లో కొనసాగుతున్న చేరికలు

నార్కట్పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త

బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులై ఆ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి.గురువారం నార్కట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన లక్ష్మీపురానికి చెందిన 20 కుటుంబాల సభ్యులు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో రేవెల్లి శ్రీను, రేవెల్లి కనకయ్య, రేవెల్లి నాగరాజు, సైదులు, పర్రె వెంకన్న, కళ్ళెం సైదులు, సునీత, ధనమ్మ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయిలో మెరిసిన విద్యార్థులు

నల్లగొండ రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త




ప్రభుత్వ పాఠశాల విద్యార్థులైనా ప్రతిభ ఉంటే ఎక్కడైనా విజయం సాధించగలరని నిరూపించారు పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు. ఈ నెల 4న నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎస్సిఆర్టి తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి రోల్ ప్లే అండ్ ఫోక్ డాన్స్ కాంపిటీషన్లో హెల్త్ గ్రోయింగ్ థీమ్లో భాగంగా "హెల్త్ ఈజ్ వెల్త్ " అనే అంశంలో రోల్ ప్లే విభాగంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి మొదటి బహుమతిని అందుకున్నారు.పోటీలలో భాగంగా గురువారం హైద్రాబాదు లోని ఎస్సిఆర్టి క్యాంపస్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చి మొదటి స్థానం సాధించారు.విద్యార్థుల ఉత్తమ ప్రదర్శనకు వారిని ప్రోత్సహించి చక్కని శిక్షణను అందించడంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, రామనర్సయ్య, శోభారాణిలు కృషి చేయగా విద్యార్థినులను హైద్రాబాదులో పోటీలకు తీసుకువెళ్ళి ప్రోత్సహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ కుమారి , శోభారాణి గార్లను, రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎంతగానో అభినందించారు.హైద్రాబాదులో ప్రైవేటు, కెజిబివి, ప్రభుత్వ పాఠశాలలనుండి విద్యార్థులు పోటీలలో పాల్గొనగా పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు.వీరు డిసెంబర్లో దేశరాజధాని ఢిల్లీలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు.వారం రోజులు అక్కడే ఉండి వివిధ అంశాలలో దేశంలోని అనేక పాఠశాలల విద్యార్థులతో పోటీలలో పాల్గొని మంచి ప్రదర్శన ఇవ్వాలని ఉపాధ్యాయులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాననోపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాలకు ఇంత గొప్ప పేరు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏ పోటీలలోనైనా విజయం ముఖ్యం కాదని, అక్కడిదాకా వెళ్ళి తమ ప్రతిభను ప్రదర్శించడం ముఖ్యమని ఇదే తమ విద్యార్థులకు బోధించామని అన్నారు.తమకు సహకరించి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు, విద్యార్థినుల తల్లిదండ్రులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## చిరుమర్తి గెలుపు ఖాయం - బండ నరేందర్ రెడ్డి

చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు

నార్కట్పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త

కేసీఆర్ పథకాలు, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కు ఇన్నాళ్ళు చిరుమర్తి చేసిన సేవలే ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి మరియు నాయకులు అన్నారు.తెలంగాణ సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గురువారం నకిరేకల్ ఆర్వో ఆఫీసులో నామినేషన్ దాఖలు చేశారు.అంతకుముందు మార్గ మధ్యలో తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి సమక్షంలో నామినేషన్ పత్రాలకు పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ స్వామి వారి గర్భగుడిలో ప్రత్యేక పూజార్చనలు నిర్వహించి ఆయనకు స్వామి వారి వేదాశీర్వచనములు, శేష వస్త్రాలను,తీర్థ ప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో ,చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్,చిట్యాల మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొండూరు శంకర్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా కాంగ్రెస్ అభ్యర్థి వీరేశం నామినేషన్

హాజరైన కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి, నేతి విద్యాసాగర్

నకిరేకల్, నవంబర్ 9, ప్రభాతవార్త




నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సాయిబాబా దేవస్థానం నుండి కడపర్తి రోడ్లో ఉన్న ఆర్ఓ ఆఫీస్కి భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఏ గ్రామానికి పోయిన తనను మాజీ శాసన మండలి చైర్మన్ నేతి విద్యాసాగర్, మండల స్థాయి నాయకులను పనిగట్టుకొని మరి తిడుతున్నా రన్నారు. ముఖ్యంగా తనపై కోమటిరెడ్డి బ్రదర్స్పై తీవ్రమైన ఆరోపణ చేస్తున్నారని, నువ్వు ఒక్కటైన నిరూపించగలుగుతావా, నిరూపించని ఎడల మేము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు సవాల్ విసిరారు. రానున్న రోజుల్లో మరిన్ని డ్రామాలు, ఆడుతాడు హార్ట్ ఎటాకులు, కోడిగుడ్లు టమాటాలు లాంటివి వేసుకొని, మరెన్నో కోడి కత్తి డ్రామాలు ఆడుతారన్నారు. ప్రచారం బండ్లు గాని ఎదురొస్తే మనమే పక్కకు తప్పుకోవాలి పిచ్చికుక్క ఎదురొస్తే మనమే తప్పుకుంటాం అని కార్యకర్తలకి తెలియజేశాడు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన భువనగిరి మాజీ ఎంపి కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి మాట్లాడుతూ తాను బిజెపిలోకి పోయింది కెసిఆర్సార్ నీ బొంద పెట్టడానికి గద్ద దించడానికి వెళ్లినానని, కవితను లిక్కర్స్కామ్లో ఇరుక్కుందని, బిఆర్ఎస్,బిజెపిలు ఒక్కటేనని తెలిశాక తాను నా ఇంటికి నేను పోతా అని కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినవని అన్నారు. తెలంగాణ సమాజం మొత్తం కాంగ్రెస్ కాంగ్రెస్ అంటుందని, రామన్నపేట నుండి కేతేపల్లి దాక జడ్పీటీసీలు మొత్తం ఖాళీ లింగయ్య ఒక్కడే ఉంటాడు ఆయనతో పాటు ఇద్దరు గన్మెన్లు ఉంటారన్నారు. నువ్వు టిఆర్ఎస్లో పోతే పోయినావు గానీ కోమటిరెడ్డి బ్రదర్స్ని తిట్టేంత స్థాయి నీకుందా అని చిరుమర్తిని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. అన్నం పెట్టిన అమ్మకే మోసం చేశావు అని రాజగోపాల్రెడ్డి తీవ్రంగా మండిపడ్డాడు. ఈకార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి,దైద రవీందర్, పలువురు ఎంపిపిలు, జడ్పీటిసిలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పెద్దఎత్తున యువజన కా ంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిండిలో కాంగ్రెస్ ఖాళీ

కాంగ్రెస్పార్టీకి గట్టి షాక్..

**డిండి, నవంబర్ 9, ప్రభాతవార్త** డిండి మండలంలోని డిండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 250 కుటుంబాలు,సింగరాజుపల్లి గ్రామనికి చెందిన 125కుటుంబాలు,బొగ్గులదోన గ్రామానికి చెందిన 125కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,వాడిత్య రమేష్,నేనావత్ కిషన్ నాయక్,రమావత్ జగన్ లాల్ నాయక్,ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్రావు,పిఎసిఎస్ చైర్మన్ నాగార్జున్రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, గుర్రం రాములు, భగవంత రావు, రాఘువాచారి, బలుముల తిరుపతయ్య ,గిరమోని శ్రీను ఉన్నారు.



# నల్లగొండ గడ్డపై ఆత్మగౌరవ పతాక ఎగురవేస్తా

**ఏఐఎఫ్‌బి అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్**

*నల్లగొండ అర్బన్, నవంబర్ 09, ప్రభాతవార్త:*

నల్లగొండ నియోజకవర్గంలో ఏడు దశాబ్దాలుగా ఆధిపత్య వర్గాలే ఏలుతున్నాయని దాఫా ఎన్నికల్లో సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ పతాకను ప్రజలు ఎగరవేస్తారని ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ నల్లగొండ నియోజకవర్గ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం తన తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం, తీసుకొని పట్టణంలోని అక్కలాయి గూడెం నుండి నామినేషన్ వేయడానికి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి బాస్కర్ టాకీస్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించి గడియారం చౌరస్తాలో నామినేషన్‌కు మద్దతుగా వచ్చిన అశేష ప్రజానికాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికార కార్యాలయంలో నామినేషన్ దాఖాలు చేశారు. ఈసందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ నల్లగొండలో 20ఏళ్ళు ఏలిన వెంకట్‌రెడ్డి ఐదేళ్ళు కనపడకుండా పోయి ఇవాళ డబ్బుల సంచులతో వచ్చి నాటకాలు ఆడు





తున్నాడని ప్రజలు దీన్ని గమనించాలన్నారు. కోట్ల రూపాయలు పెట్టి సర్పంచులను ఎంపిటిసిలను జెడ్పిటిసిలను కౌన్సిలర్లను అంగట్లో పశువులను కొన్నట్లు వెంకట్‌రెడ్డి కొంటున్నాడని డబ్బుతో ఏదైనా చేయవచ్చుఅని విర్ర వీగుతున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి తగిన బుది చెప్పాలన్నారు. నల్లగొండ పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డు ఒకటి వేయించి ఇదే అభివృద్ధని నాటకం ఆడుతున్నాడని అన్నారు. ఈ రోడ్డు వెడల్పు పేరుతో 5000 మంది ఉపాధి కోల్పోయారన్నారు. 25ఏళ్ళలో వీరిద్దరి హయాంలో ఎస్‌ఎల్‌బిసి సొరంగ మార్గం ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. నేను సింహం గుర్తుపై పోటి చేయడానికి సిద్దమైతే భూపాల్‌రెడ్డి లక్షల రూపాయలు పెట్టి అడ్డుకునే ప్రయత్నం చేసినా నా సింహం గుర్తు ఆగలేదన్నారు. ఈ ఐదేళ్ళలో ఒక గ్రామానికి కూడా బిటి రోడ్డు వేయలేదన్నారు. నేను ఎమ్మెల్యే అయిన తరువాత జిల్లా కేంద్రంలోని మండలాలకు మండల కేంద్రం నుండి గ్రామాలకు అన్ని రోడ్లను పూర్తి చేస్తానని వారన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో బిసిసంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మినారాయణ, జిల్లా జెఏసి చైర్మన్ పందుల సైదులు, ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము, మైనార్టీ నాయకులు శమీరుద్దీన్ యూసుఫ్, నిరుద్యోగ జెఏసి జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, జానారెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు సెంటర్లను పరిశీలిస్తున్న డిఎస్ఓ

*గుర్రంపోడ్, నవంబర్ 09, ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని నల్లగొండ డిఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని చాంలేడు, కొప్పోల్ కొనుగోలు కేంద్రాలను గురువారం నాడు ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ నల్లగొండ జిల్లాలో 1,20,000 మెట్రిక్ టన్నులను ధాన్యం కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. 1790 మంది రైతులకు రూ.148కోట్ల రూపాయలను రైతుల అకౌంట్‌లో జమ చేసినట్లు వారు తెలిపారు. కొనుగోలు సెంటర్ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొనుగోలు సెంటర్‌లో రైతులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. సెంటర్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులో పంపించాలని రైతులకు వెంటనే వారి అకౌంట్‌లో డబ్బులు జమ చేసే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం నాగేశ్వర్‌రావు, సివిల్ సప్లై గిర్ధవర్ డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై గిర్దావర్ హబీబ్,ఐకెపి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమాజంలో ఆలోచన మొదలైంది

**యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుదీర్**

*తిప్పర్తి, నవంబర్ 09, ప్రభాతవార్త:*

తెలంగాణ సమాజంలో కాంగ్రెస్‌వైపు మార్పు మొదలైందని బిఆర్ఎస్ పార్టీ ఎన్ని హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మరని తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని నల్లగొండ నియోజకవర్గంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భారీ మెజార్టీ లక్ష్యంఆ ప్రతి కార్యకర్త పనిచేస్తున్నారని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుదీర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి ఇచ్చిండా, నిరుద్యోగ భృతి ఆటక ఎక్కించారు. దళితబంధు, బిసి బంధు గొర్లపంపిణీ వేల్లల్లో ఒక్కడికి ఇచ్చి చేస్తున్న మోసం కనపడుతలేదా ఇంటికోక ఉద్యోగం అనేది ఆచరణలో సాద్యం కాదు అయిన ఎన్నికల కోసం నిరుద్యోగులను మోసం చేసారు. వేసిన నోటిఫికేషన్ల ముందలపడ్లేదు అప్పులు చేసి కోచింగ్ సెంటర్‌లో చదువుతూ గ్రూప్ పరీక్షలకు సిద్ధమై లక్షలాది నిరుద్యోగులు పరీక్షల రద్దుతో రోడ్డున పడ్డారు. వందలు వేల ఎకరాల భూములు కలిగిన భూస్వాములకు ఎన్ఆర్ఐలు ఇతర రాష్ట్రాలలో వున్న వారికి రైతుబంధు పేరుతో కోట్ల రూపాయలు దోచిపెట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాబిన్నం చేసిన పనికమాలిన నియంత పరిపాలన ఇది. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు వర్ణాణథిరంగా ఉన్నాయి. 1,2 తేదీలలో జీతాలు ఇవ్వకపోవడంతో లోన్ ఈఎంఐ కట్టలేక బౌన్స్ అయ్యి సివిల్ దెబ్బతిని చాలా ఇబ్బంది




పడుతున్నారు. ఎస్సీ, బిసి కార్పొరేషన్‌లు మూలకు పడ్డాయి. స్వతంత్ర భారత దేశంలో భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములను అమ్మి పాలన చేస్తున్న రాష్ట్రం బంగారు తెలంగాణ ఇదే..ఇదే..పదేండ్ల పాలనలో గ్రామాలలో ప్రభుత్వ ఇండ్లను ఇవ్వని దివాలకోరు ప్రభుత్వం ఇది. కెసిఆర్ కల్లబొల్లి మాటలను నమ్మే పరిస్థితిలో ఇప్పుడు తెలంగాణ సమాజం లేదన్నారు. ఈకార్యక్రమంలో తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లె ఎల్లయ్య, గౌడ సంఘం మండల అధ్యఓఉలు తండు సతీష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆదిమల్ల సురేష్, వంగూరి గిరి, సంతోష్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-ఎంపీపీ భవాని పవన్**

*చింతపల్లి ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీలతో అందరికి అభివృద్ధి, సంక్షేమ ఫలితాలు అందుతాయని మాయ మాటలు చెప్పే బీఆర్ఎస్ కాదు ఏదైనా చేసి చూపించే కాంగ్రెస్ తోటే నిజమైన ప్రగతీ అని ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. దేవరకొండ నేనావత్ బాలు నాయక్ గెలుపు కాంక్షిస్తూ చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామ పంచాయతీలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ఎంపీపీ భవాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నుండి 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికీ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ గోడకొండ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊర లక్ష్మణ్, మధ్యల కృష్ణ, ముడిగ మల్లేష్, ఎండి.ఖలీల్, మోగుతాళ మహేష్, పాలకూర రాజు గౌడ్, ఏలూరు శివ, పడకండి శివ, బోదాసు లింగం, కాంగ్రెస్ పాఈర్ట నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు

**-రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్**

*చింతపల్లి ప్రభాతవార్త:*

దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గెలుపుని ఎవరు ఆపలేరని కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ అన్నారు. కుర్మేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల మ్యానిఫెస్టో కరపత్రాలను పంచుతూ ఎమ్మెల్యే అభ్యర్థి బాలు నాయక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి హరి నాయక్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచులు కురుమేటి బజారు, గౌని జంగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రి కృష్ణయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కురుమేటి మహేష్, ఏకల జంగయ్య, వార్డు మెంబర్ చిలువేరు జంగయ్య, కొండ్రెడ్డి రాములు, ఉపసర్పంచ్ బుర్రి వెంకటయ్య, బుర్రి యాదయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కురుమేటి అభిలాష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గజ్జ అనిల్ గౌడ్, వార్డు సభ్యులు మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ దీక్ష మాలాధారణ గోడ పత్రిక ఆవిష్కరణ

*చింతపల్లి ప్రభాతవార్త:*

చింతపల్లి మండల కేంద్రంఓల హనుమాన్ శక్తి జాగరణ సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ దీక్ష వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమాన్ శక్తి జాగరణ సమితి యువజన విభాగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకుల రవికుమార్ గురుస్వామి హాజరై గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రారంభమయ్యే హనుమాన్ దీక్షను భక్తులు అధిక సంఖ్యలో మాల ధారణ స్వీకరించి హిందూ ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ శక్తి జాగరణ సమితి యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు శ్రీనివాస్ యాదవ్, అయ్యప్ప, రాములు, నక్క వెంకటేష్ యాదవ్, ఏటీ కృష్ణ, కుక్కడపు రామకృష్ణ, వెన్నం శేఖర్, బొడ్డు శ్రీను, బ్రహ్మచారి, హిందూ బంధువులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.



## శివాలయంలో పూజలు నిర్వహించిన బీజేపీ అభ్యర్థి

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 9:** నాగార్జునసాగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కంకణాల నివేదితరెడ్డి గురువారం నామినేషన్ వేయడానికి ముందు అనుముల మండలం పేరూరు గ్రామంలో స్వయంభూ సోమేశ్వరస్వామి అలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నిడమనూరు అర్‌వో కార్యాలయానికి నామినేషన్ వేయడానికి కార్యకర్తలతో తరివెళ్లారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, డాక్టర్ రవికుమార్, చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, ఉయ్యాల నర్సింహాగౌడ్, తదితరులు ఉన్నారు.

## సిపిఎం కి అవకాశం ఇవ్వాలి

*చిట్యాల,నవంబర్ 09, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేలుగా కమ్యూనిస్టులు లేకపోవడం వలన ప్రజల తరపున మాట్లాడడానికి అవకాశం లేకుండా పోయిందని సిపిఐఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో గురువారం జరిగిన పార్టీ సమావేశంలో మాట్లా డుతూ ప్రభుత్వాలను ప్రశ్నించడానికి ప్రజా సమస్యలపై నిల దీయడానికి కమ్యూనిస్టు అభ్యర్థులు చట్టసభల్లో అవసరం ఉన్నదని అన్నారు. ఓటర్లను ప్రలోభపెడుతూ రాజకీయ పార్టీలు, ప్రజలను అవకాశ వాదులుగా మార్చుతూ ప్రజల తరపున నిలబడే అభ్యర్థులను దూరం చేయడానికి బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ కారకులు అన్ని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో సిపిఐఎం పార్టీ అభ్యర్థి బొజ్జచిన్న వెంకులుకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మేక అశోక్‌రెడ్డి, జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, జల్లెల పెంటయ్య, అరూరి శ్రీనివాస్, పెంజర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు

*చిట్యాల,నవంబర్ 09, ప్రభాతవార్త:*



వానాకాలం 2023.24 సీజన్‌కు సంబంధించిన చిట్యాల మండలంలోని చిట్యాల పిఎసిఎస్ వట్టిమర్తి గ్రామ పిఎసిఎస్ సెంటర్లను జిల్లా పౌరసరఫరాలాధికారి వి.వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. వానాకాలం 2023.24 సీజన్‌లో జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 16126 మంది రైతుల నుండి ఒక లక్ష యాబది రెండు వేల నూల ఇరువది ఏడు మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 125.86కోట్ల డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చినటువంటి ధాన్యానికి వర్షం వచ్చే సమయాలలో భద్రంగా పట్టాలు కప్పుకోవాలని సూచనలు చేశారు. అదేవిదంగా కొనుగోలు చేసినట్టు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాబ్ ద్వారా ఎంట్రీ చేసి రైతులకు త్వరితగతిన డబ్బులు అందేలా చేయాలని తెలిపారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

ఎమ్మార్పిఎస్ నాయకుడు బుస్సు శంకర్ మాదిగ

*చిట్యాల రూరల్, నవంబర్ 09, ప్రభాతవార్త:*



ఈనెల 11న హైద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు బుస్సు శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో విశ్వరూప మహాసభ కరపత్రాలను ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభకు ప్రధాని నరేంద్రమోడీ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారని తెలిపారు. మాదిగల శక్తి సంకల్ప బలాన్ని చాటి జాతి చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధించుకుందామన్నారు. వీర్గకరణ లేకపోతే భావితరాల భవిష్యత్తును ప్రమాదంలో నెట్టిన వారమవుతామని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో బుస్సు రాములు, మస్కు శంకరయ్య, అంబాల ప్రవీణ్ కుమార్, బుస్సు మధుసూదన్, బుస్సు శ్రీనివాస్, జిల్లా వెంకటేష్, చెరుకుపల్లి బాబు, వలిగొండ నగేష్, కుర్మతి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా దేవళ్ళ సుబ్బారావు

*నాగార్జునసాగర్,నవంబర్ 09, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్‌కు చెందిన దేవళ్ళ సుబ్బారావు గురువారం స్వాతంత్ర్య అభ్యర్థిగా నిడమనూరు ఎన్నికల కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాగార్జునసాగర్ పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి, యువతకు ఉపాధి, ఆర్డీసి డిపో,ప్రజా సంక్షేమమే తన లక్ష్యంగా ముందుకు వెళ్తానని ఈ సందర్భంగా అన్నారు. గతంలో టిడిపి పార్టీలో క్రియాశీల రాజకీయాలలో పాల్గొన్నారు.స్థానిక ప్రజలకు సుపరిచితులు,బిసిసామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఈప్రాంతంలో అధిక ఓట్లను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

## వేముల వీరేశం నామినేషన్ దాఖలు

కార్యక్రమానికి భారీగా తరలివెళ్ళిన పార్టీ నాయకులు, అభిమానులు

*చిట్యాల,నవంబర్ 09, ప్రభాతవార్త:*



నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం నామినేషన్ దాఖలు కార్యక్రమానికి చిట్యాల మండలం నుండి పార్టీ నాయకులు వీరేశం అభిమానులు భారీగా తరలి వెళ్ళారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ, పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్యయాదవ్, కాటం వెంకన్న, ఎద్దులపురి కృష్ణ, ఇబ్రహీం, పాల శివ, సాగర్ల గోవర్ధన్, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, ఏర్పుల పరమేష్, కొసనం అశోక్, నకిరేకల్ వెళ్ళినవారిలో ఉన్నారు.

## ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి

*కేతేపల్లి, నవంబర్ 09, ప్రబాతవార్త:*



గురువారం ఉదయం సుమారు 6.30 సమయంలో చీకటిగూడెం గ్రామ శివారులో వడ్డే వంశీ తండ్రి శ్రీను, వయస్సు 23 సంవత్సరాలు అను అతను తన పొలం పక్కన ఉన్న ఎలక్ట్రికల్ పోల్ ఎక్కి తెగిపోయిన తన మోటార్ యొక్క వైరుకు కరెంట్ కనెక్షన్ ఇస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి పోల్ నుంచి కింద పడగా అక్కడికక్కడే మృతి చనిపోయినాదు. ఫిర్యాది మృతుడు తండ్రి వడ్డే శ్రీను దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం గెలవాలని ప్రత్యేక పూజలు

*చిట్యాల రూరల్, నవంబర్ 09, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం విజయం సాధించాలని కోరుతూ గురువారం ఆ గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 101 కొబ్బరికాయలను కొట్టారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చికిలంమెట్ల సైదులు, ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన నామినేషణ్ కార్యక్రమానికి పార్టీ నాయకులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా తరళివెళ్ళారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలు ఎన్నిక

*చిట్యాల రూరల్, నవంబర్ 09, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు కందిమల్ల శశిపాల్‌రెడ్డి, ఏఎంసి మాజీచైర్మన్ కాటం వెంకటేశం సమక్షంలో పోలింగ్ బూత్ కమిటీలను ఎనుకున్నారు. ఆ గ్రామ 77వ బూత్ కన్వీనర్‌గా ఏదుళ్ళ అజిత రెడ్డి, సాగర్ల నాగరాజు 78వ బూత్ కన్వీనర్లుగా నూతి వెంకటేశం,ఏర్పుల నర్సింహ, 79వ బూత్ కన్వీనర్లుగా నీలకంఠం నరేష్, ఓర్సు సైదులుతో పాటు ఒక్కొబూత్‌కు 20 మంది చొప్పున సభ్యులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటీశా గెలిపించు మాట నిలబెట్టుకుంటా - వేముల

చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త*



నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కొరకు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆశీర్వాదంతో అహర్నిషలు కృషి చేస్తానని, స్వామి వారి ఆశీర్వాదం ప్రజల అండదండలతో ప్రజల అభివద్ధికి , నియోజకవర్గంలో అభివృద్ధికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు.గురువారం తెలంగాణ స్వాత్రిక ఎన్నికలలో నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న ఆయన నకిరేకల్‌లో నామినేషన్ దాఖలు చేసేముందు మండలంలో తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాజి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ మాట్లాడుతూ అందరి శ్రేయస్సును కాంక్షించే హస్తం మన నేస్తం, కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే దేశంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపించబడుతుందని ఆయన అన్నారు.భారీ మెజార్టీతో ఈ సారి హస్తం పార్టీ గెలుపు ఖాయమని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేడియాలజీలో ఆధునిక పరికరాలపై అవగాహన

*నార్కట్‌పల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త*

రేడియాలజీలో ఉపయోగించే అత్యాధునిక పరికరాల గురించి విద్యార్థులకు వెబినార్ ద్వారా విద్యార్థులకు వివరించినట్లు డా॥మేఘ బహళ్ కక్కర్ తెలిపారు. ఉరువారం అంతర్జాతీయ రేడియాలజి దినోత్సవం సందర్భంగా గురువారం కామినేని దంత వైద్య కళాశాలలో ఓరల్ మెడిసిన్ మరియు రేడియాలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥పి.మహేశ్, హెచ్ఓడి డా॥అవినాష్ తేజస్వి, రేడియాలజీ అధ్యాపకులు డా॥లక్ష్మి కవిత, డా॥అర్చన, డా॥మౌనిక రెడ్డి, డా॥ప్రవీణ్,డా॥కీర్తి మరియు వివిధ విభాగాల అధ్యాపకులు, పిజి విద్యార్థులు, యుజి విద్యార్థులు మరియు హౌస్ సర్జన్‌లు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి ఖిల్లాపై మూడోసారి గులాబీ జెండాను ఎగరవేద్దాం

-అభివృద్ధిని సాధించుకుందాం, ఆదర్శంగా నిలుద్దాం

-నామినేషన్‌కు భారీ భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

-నామినేషన్ కార్యక్రమం అనంతరం జరిగిన సభలో పైళ్ల పిలుపు



**భువనగిరి ప్రభాతవార్త:** అభివృద్ధిని కాంక్షించే వారికి, అభివృద్ధి నిరోధకులకు మధ్య జరుగుతున్న ఎన్నికల సమయంలో ముచ్చటా మూడోసారి భువనగిరి ఖిల్లాపై గులాబీ జెండాను ఎగరవేయాలని బీఆర్ఎస్ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నామినేషన్ వేసిన అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులను ఉద్దేశించి వినాయక చౌరస్తాలో ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు వేలాదిమంది కార్యకర్తలు వివిధ వాహనాలలో పట్టణానికి తరలివచ్చారు. సాయిబాబా గుడి నుండి ఓపెన్ టాప్ వాహనంలో అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి పార్టీ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బాలకృష్ణరెడ్డిలతో కలిసి కార్యకర్తలకు అభివాదం తెలుపుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పట్టణంఒలని ప్రధాన రోడ్లన్నీ గులాబీమయమై కార్యకర్తలతో సందడిగా మారింది. డప్పు వాయిద్యాలు బోనాలు కోలాట కళాకారులతో పార్టీ కార్యకర్తలు ముందుకు నడుస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గులాబీ శ్రేణులు వినాయక చౌరాస్తాకు చేరుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పైళ్ల శేఖర్ రెడ్డికి జెసిబి సహకారంతో అతి పెద్ద గజమాలను ఆయన మెడలో వేసి టపాకాయలు పేల్చి ఘన స్వాగతం పలికారు. నామినేషన్ కార్యక్రామానికి వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులను చూసి శేఖర్ రెడ్డికి మాటలు రాలేదు. మీ రుణాన్ని తీర్చుకోఏను మీ స్పందనకు బానిసను అవుతాను అని సంతోషం వ్యక్తం చేశారు. భువనగిరి నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకున్నామని, పెడింగ్‌లో ఉన్న పనులన్నింటిని విజయం సాధించిన అనంతరం పూర్తి చేసుకుని, భువనగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయడమే తమ లక్ష్యం అని అందుకు మీరంతా సహకరించి భాఈర మెజార్టీతో గెలిపించాలని శేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మూడోసారి కూడా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరిస్తారని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి పాల్పడ్డ మహా నాయడు కేసీఆర్ అని అన్నారు. ఆయనతో పోల్చే నాయకుడు దేశంలోనే లేదని, ఆయనను కాదని మనం కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే తెలంగాణను దోచుకుని అమ్ముకుంటారని హెచ్చరించారు. ఒక ఇంటి పెద్ద మనిషి ఈ విధంగా కుటుంబ అభివృద్ధిని కోరుకుంటారో ఆ విధంగా తెలంగాణ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ చేయడానికి అహర్నిశలు కృషి చేసే నాయకదు కేసీఆర్ అని శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

50 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ దేశానికి, రాష్ట్రానికి చేసింది శూన్యమని విమర్శించారు. కాంగ్రెస్ హాయంలో భువనగిరి ఇటువంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. అభివృద్ధి జరిగి సబ్బండ వర్గాలు అన్ని రంగాల్లో బాగుపడాలంటే తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండాలని, అప్పుడే రాష్ట్రం సుబిక్షంగా ఉంటుందన్నారు. ఓటర్లు బాగా ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, కారు గుర్తుపై ఓటు వేసి తమను మరొక్కసారి ఆశీర్వదించి అభివృద్ధికి బాటలు వేయాలని పైళ్ల శేఖర్ రెడ్డి కోరారు. ఈ సభలో పార్టీ నాయకులు భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా రైతు సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, పార్టీ పట్టణ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెల్దుర్తి రఘునాథ్, మల్లేష్, మండల శాఖ పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, బీబీ నగర్ మండల పరిషత్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, జడ్పిటిసి సుబ్బారు బీరు మల్లయ్య, వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోరంపూరి కవిత తదితరులు పాల్గొన్నారు.







# ఆలేరులో ఐలయ్యను గెలిపిస్తే నేను సీఎం ఐనట్టే : కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ఆలేరు, నవంబర్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా గెలిచేది ఆలేరు కాంగ్రెస్ సీటు అని భువనగిరి పార్లమెంట్ సభ్యులు, అసెంబ్లీ ఎలక్షన్ స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐయిలయ్య, ముందుగా స్తానిక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం బారీ జన ప్రభంజనంతో దుర్గమ్మ గుడి నుండి సాయిబాబా ఆలయం ప్రజా ఆశీర్వాద సభకు బయలుదేరారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యఅతిది ఎంపీ కొమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తీన్మార్ మల్లన్న, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు ఐదు ఎండ్ల పాటు నాతో కలిసి పని చేసిన వ్యక్తి ఐలయ్య, కరోనా కష్టకాలంలో ఆలేరు ప్రజల వెన్నంటి ఉన్నాడు అని సోనియాగాంధీ వల్లె తెలంగాణ రాష్టం వచ్చింది. తెలంగాణ ప్రజలు రుణపడి ఉండాలని పేర్కొన్నారు. ఐలయ్య గెలవగానే ఆయనకు తోడుగా ఒక నెల లోపే ఆలేరును రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. యాదగిరిగుట్ట కొండపైన ఆటోలో పైకి నడిచే విధంగా కృషి చేస్తాము అని రోడ్డు బాదితులకు న్యాయం చేస్తామని, గందమల్ల రిజర్వాయర్ చేస్తే ఆలేరు యాదగిరిగుట్ట సస్య శ్యామలం అవుతుంది. గతంలో ఆలేరు జీడికల్ రోడ్డులో అండర్ పాస్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. హస్తం గురుకు ఓటు వేసి ఐలయ్యను ఆశీర్వదించాలని ఆలేరు ప్రజలను కోరారు. యాదాద్రి బువనగిరి జిల్లాలో ఎంపీగా ఉండి 420 కోట్లతో ఎంఎంటీస్ రైలు పనులకు ఏర్పాటు చేస్తామని, ధరణితో ప్రజలు తాహసీల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతూ రైతులు, ప్రజలు ఇబ్బందులు పదుతున్నారని, ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఒక్క ఇళ్లు కట్టలేదు, తన స్వంత గ్రామంలో డబల్‌బెడ్ రూమ్ ఇల్లు కడితే అవి వర్షం వస్తే నీట మునిగిందని మండిపడ్డారు. ఆలేరులో త్వరలో రేవంత్ కానీ, రాహుల్‌గాందీతో కానీ, ప్రియాంకగాందీతో సభ ఏర్పాటు చేస్తామని చెప్పారు. రేపు వచ్చే ఎన్నికల ఫలితాలలో 80, నుంచి 90 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతాయని అని ఐలయ్య 30000 మెజారిటీతో గెలుపొందుతారని బీమా వ్యక్తం చేశారు. ఐలయ్యకు తోడుగా ఉండి ఆలేరు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజా సేవకుడిగా మీ ముందుకు వస్తున్న దీవించండి ఆలేరు అభివృద్ధి చెందాలంటే ఇందిరమ్మ రాజ్యమే రావాలని అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు ఆడెపు సంజీవరెడ్డి, మాజీ జెడ్‌పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్‌రావు, గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఆలేరు ఎంపీపీ గందమాల అశోక్, మండల అద్యక్షులు కాంగ్రజ్ వెంకటేశ్వర్లు, పట్టణ అద్యక్షులు ఎంఎ ఏజాజ్, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, జహంగీర్, కర్రే అజయ్, పర్రే రమేష్, ఉట్కూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# పోగొట్టుకున్న బంగారు ఆభరణాలను అప్పగించిన ఎసిపి మొగిలయ్య





**చౌటుప్పల్, నవంబర్ 9 ప్రభాతవార్త :** సిసి కెమరాల సహాయంతో పొగొట్టుకున్న బంగారు ఆభరణాలను తిరిగి చౌటుప్పల్ పోలీసులు గంటల వ్యవధిలోనే అప్పగించిన సంఘటన గురువారం చౌటుప్పల్‌లో చోటు చేసుకుంది. పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మునుగోడు మండలం జక్కలవారిగూడెంకు చెందిన జక్కుల లింగస్వామి తన కారులో వెల్తున్న సమయంలో గురువారం ఉదయం చౌటుప్పల్‌లోని నారాయణపురం క్రాస్ రోడ్డులో వాటర్ బాటిల్ కోసం కారులో నుంచి దిగాడు. అదే సమయంలో జేబులో పెట్టుకున్న సుమారు 35 గ్రాముల బంగారు ఆభరణాలతో కూడిన చిన్న పర్సు కింద పడిపోయింది. ఈ విషయంను చూసుకోకుండా వెళ్లిన లింగస్వామి వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సిఐ దేవేందర్ క్రైం టీం సిపిలు వై.కాశయ్య, పి.శ్రీనుతో కలిసి సంఘటన జరిగిన ప్రాంతంలోని పలు సిసి పుటేజ్‌లను పరిశీలించారు. కారు దిగిన ప్రాంతంలో నేలపై పడిపోయిన బ్యాగును ఓ మహిళ తీసుకున్నట్లు గుర్తించిన పోలీసులు ఆ మహిళ కోసం ఆరా తీశారు. ఎల్లగిరి గ్రామానికి చెందిన కందగట్ల కలమ్మగా గుర్తించారు. సదరు మహిళను సంప్రదించి విషయం అడుగగా స్వచ్ఛందంగా సదరు బంగారాన్ని పోలీసులకు అప్పగించింది. వెంటనే ఎసిపి మొగిలయ్య చేతుల మీదుగా లింగస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ ఇన్స్‌పెక్టర్ ఎస్.దేవేందర్, క్రైం సిబ్బంది వై.కాశయ్య, పి.శ్రీను, స్వచ్ఛందంగా ఆభరణాలను అప్పగించిన కలమ్మలను ఎసిపి మొగిలయ్య అభినందించారు.

# ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఓట్లేయండి

- కాం గ్రెస్ నాయకులు అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..
- టూరిస్ట్ నాయకులను నమ్మొద్దు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 9 ప్రభాతవార్త : నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో తరలి వచ్చి హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి జగదీష్‌రెడ్డికి తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ టూరిస్ట్ నాయకులు వస్తుంటారు, పోతుంటారు, కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తారు, కానీ నేను స్థానికంగా అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశాను, చేస్తూనే ఉంటాను. అందుకే ప్రజలను ఓట్లను అడిగే హక్కు తనకే ఉందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం ఏర్పడిన దగ్గరనుంచి నేను ఎన్నికయ్యేంత వరకు జరిగిన అభివృద్ధి నా హయాంలో జరిగిన అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులు చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. రూ.4 వేల కోట్లతో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన విషయం నియోజకవర్గంలోని ప్రతి ఓటరుకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ భూస్వాములు, బ్రోకర్లతో నిండిన పార్టీ అన్నారు. తెలంగాణను ఆదర్శ ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్నారని, మరొకసారి ప్రజలందరు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల గుర్తు కారుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి,కాసోజు శంకరమ్మ, జడ్పిటిసి సైదిరెడ్డి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, జక్కుల వీరయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ అమర్, ఎరగాని గురవయ్య, షఫీ, ఎర్రంశెట్టి పిచ్చయ్య, సైదులు, ముడావత్ పార్వతి కొండానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నాకు నౌకరి ఇప్పించండి సేవకుడిగా పని చేస్తా

బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల

జన సంద్రమైన చండూరు



చండూరు,9నవంబర్, ప్రభాతవార్త :తనకు అవకాశం కల్పించాలని, మళ్లీ ఎమ్మెల్యేగా నౌకరి ఇవ్వాలంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం గులాబి సైన్యంతో చండూరు ఆర్‌డీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసేవారికి ఓటు వేయాలని అన్నారు. కేవలం 8నెలల కాలంలోనే మునుగోడు నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెచ్చి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశానని ,మరోసారి అవకాశం ఇస్తే ఈ ప్రాంత అభివృద్ధికి పాడు పడతానని ,అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఊసరవెల్లి నాయకులు మాటలు నమ్మవద్దని, పూటకో పార్టీ మార్చి ప్రజలను మాయమాటలతో మోసం చేసేవారికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి రాపోలు ఆనందబాస్కర్, రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, చండూరు పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, వివిధ గ్రామ శాఖల అధ్యక్ష,కార్యదర్శులు, సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

***కూసుకుంట్ల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి:***

అనునిత్యం మునుగోడు అభివృద్ధికి తపించే బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకు లక్ష్యంతో యువకులు ,బూత్ కమిటి నాయకులు పని చేయాలని చండూరు పట్టణ కమిటి బిఆర్ఎస్ అధ్యక్షులు భూతరాజు దశరథ పిలుపునిచ్చారు. కూసుకుంట్ల నామినేషన్ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతోకలిసి భారీ బైక్ ర్యాలితో వెళ్లారు.

# హంగూ ఆర్భాటాలు లేకుండా కంచర్ల భూపాల్‌రెడ్డి నామినేషన్

నల్లగొండ అర్బన్, నవంబర్ 09, ప్రభాతవార్త : ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం పట్టణంలోని ఆర్డీవో ఆఫీస్‌లో నామినేషన్ పత్రం దాఖలు చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వీటి కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం,పానగల్ పచ్చల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 4సార్లు ఎమ్మెల్యేగా ఒకసారి మంత్రిగా ఉన్న సమయంలో నల్లగొండ గోస తీసిందని అన్నారు. ఇప్పుడిప్పుడే నల్లగొండ నవ నిర్మాణం జరుగుతుందని ఇప్పటికే రూ.1300కోట్ల అభివృద్ధి జరిగిందని ఇంకా రూ.750కోట్ల అభివృద్ధి జరుగుతున్న సమయంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆ నిధులను మింగేందుకే వస్తున్నాడని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కమీషన్ల రెడ్డి నిన్ను చూస్తుంటే నక్క గుర్తొస్తుంది అది తిన్న తర్వాత అరిచినట్టు నువ్వేమో కమీషన్ల సొమ్ము తిని నాయకులను కొని అవాకులు చవాకులు పేలుతున్నావన్నారు. పచ్చకామ్లెర్ల కోమటిరెడ్డి అధికారం అనే మత్తులో కళ్ళకు పత్యారం వచ్చిందని నిరుపేదలకే కాదు నీలాంటి కబోదులు కూడా కంటి వెలుగు పథకాన్ని పొందాలని అప్పుడైనా నల్లగొండ అభివృద్ధి కనిపిస్తుందేమోనని చురకలంటించారు. మీ అన్నదమ్ములు ఎప్పుడు ఏ పార్టీలోకి పోతరో మీకే తెలియదు నువ్వు సిఎం అవుతానంటావి, నల్లగొండ ప్రజలు నిన్ను కనీసం అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వనని సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ఎంపిపి కరీం పాషా, జెడ్పిటిసి చిట్ల వెంకటేశం, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు చాడ కిషన్‌రెడ్డి, నిరంజన్ వల్లి, మార్కెట్ కమిటి చైర్మన్ చీర పంకజ్ యాదవ్, ఎంపి యూనివర్సిటీ సిండికేట్ సభ్యులు బోయపల్లి కృష్ణారెడ్డి, చిట్యాల సింగిల్ విండో చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటకం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బొర్ర సుధాకర్, జి. వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నేతి



రఘుపతి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి తండు సైదులుగౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు తీగల జాన్‌శాస్త్రి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, జమాల్‌ఖాద్రి, రంజిత్,ఉద్యమ నాయకులు బక్క పిచ్చయ్య, మాలే శరణ్యరెడ్డి, సింగం రామ్మోహన్, లక్ష్మీ,ఫరీద్ దొడ్డిన్, మైనం శ్రీనివాస్, పెరిక ఉమామహేశ్వర్ సింగిల్ విండో చైర్మన్‌లు వంగాల సహదేవ్‌రెడ్డి,ఆలకుంట్ల నాగరత్నంరాజు, దోటి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి కనగల్ నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు పలరెడ్డి రవీందర్‌రెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, అయితగోని యాదయ్య, తిప్పర్తి కనగల్ మాడుగులపల్లి నల్లగొండ వైస్ ఎంపిపిలు ఏనుగు వెంకట్‌రెడ్డి, రామగిరి శ్రీధర్‌రావు, సూదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరమేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్‌లు కందుల రేణుకలక్ష్మయ్య, తవిటి కృష్ణ, పట్టణ మండల పార్టీ కార్యదర్శులు సందినేని జనార్ధన్,కాసం శేఖర్, జాఫర్, వనపర్తి నాగేశ్వర్‌రావు, కందిమల్ల నరేందర్‌రెడ్డి,ఇరుగంటిపల్లి శేఖర్‌రెడ్డి, బడవుల శంకర్, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు సర్పంచులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చిట్యాల రూరల్, నవంబర్ 09, ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ఆపార్టీ నకిరేకల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువకులు ఆవుల రవి, బాతరాజు సాయి, మస్కు కిరణ్, గంగాపురం లింగస్వామి, భాషమల్ల శ్రీకాంత్, షేక్ షబ్బీర్, కూరకుల శ్రీశైలం, యాకారి సతీష్, దినేష్, అంబాల శివాజీ కక్కిరేణి అఖిల్,మస్కు రాకేష్,విక్రమ్,యశ్వంత్, ఉప్పునూతల ప్రవీణ్,కక్కిరేణి రాకేష్, కిరణ్, మణికంఠ,భానుప్రకాష్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సిఎం కెసిఆర్ దక్కిందన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ భారీమెజార్టీ సాధించేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కొలను సునితవెంకటేష్‌గౌడ్, జెడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల అయిలయ్య, సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పంతంగి మధనాచారి, ఉపసర్పంచ్ బాతరాజు రవీందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు, మండల కార్యనిర్వాహక కార్యదర్శి యాకారి నరేందర్,యూత్ అధ్యక్షులు బద్రి శ్రవణ్, బూత్ కమిటి సభ్యులు పొలేపల్లి నాగరాజు, కక్కిరేణి బిక్షం, వార్డు సభ్యులు అంబాల నర్సింహ్మ, సింగిల్ విండో డైరక్టర్ కక్కిరేణి రాములు, కోఆప్షన్ సభ్యులు యాకరి మచ్చగిరి, నాయకులు యాకారి అమరేందర్,చిరుమర్తి ముత్యాలు, విష్ణువారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, ప్రభాతవార్త : భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా ద్యూ ఆర్ డై అన్న రీతిలో ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. నామినేషన్‌వేసిన అనంతరం గురువారం మండలంలోని మాందాపురం, సంకిశాల, పులిగిల్ల గ్రామాలలో సాయంత్రం ఇంటింటికి 6 గ్యారెంటీలు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ బిడ్డగా గెలిపించండి అని ఓటర్లను కోరారు. స్థానికంగా ఉంటూ ప్రజల సమస్యలను తీర్చుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



# బిఎల్ఆర్ నామినేషన్‌కు ఉప్పొంగిన జన కెరటాలు

## జన సంద్రమైన మిర్యాలగూడ
## మువ్వన్నెల జెండాలతో కదం తొక్కిన కాంగ్రెస్






మిర్యాలగూడ,నవంబర్ 9 ప్రభాతవార్త

ఉప్పొంగిన అభిమానం..కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహం..నియోజకవర్గం నలుమూలల నుండి వేలాదిగా చేరుకున్న శ్రేణులతో గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన వీధులన్నీ జన సంద్రంగా మారాయి. అరు కిలోమీటర్ల మేర భారీ ర్యాలీలో వేలాది మంది హాజరై ప్రజలు, శ్రేణులు అభిమానులతో భారీ ర్యాలీ కాంగ్రెస్‌లో నూతన ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపింది. మూడు రంగుల జెండాతో మిర్యాలగూడ వీధులన్నీ రెపరెపలాడాయి. వేలాది మంది కాంగ్రెస్ అబిమానులు, కార్యకర్తలు కధం తొక్కారు. జరగనున్న సాధారణ శాసనసభ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రస్తుత మున్సిపల్ కాంగ్రెస్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) నామినేషన్ కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల నుండి వివిధ వాహనాల్లో వేలాదిగా తరలివచ్చారు. మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామ సర్పంచ్ మచ్చ నాసమ్మ చేతులమీదుగా న ామి నేషన్ పత్రాలు అ ందుకొని అక్కడి నుండి వే లాది మందితో ప్రా రంభమైన ర్యాలీలో ప్ర జలు, శ్రేణులు స్వచ్ఛందంగా తం ిలివ చ్చి..అడుగడుగునా పూల వర్షంతో బిఎల్అర్‌కు ఘన స్వాగతం పలికారు. నీరాజనాలు పలికారు. ప్రజలు, శ్రేణులు, అభిమానులు అశేష జనవాహినితో బిఎల్అర్‌కు జన నీరా జనం పలికారు. సావ ్యతండా, శ్రీనివాస్‌నగర్, వె ంక టాద్రిపాలెం, దుర్గానగర్, ఎప్ సిఐ, ప్రకాష్‌నగర్, హ ను మాన్‌పేట మీదుగా రాజీవ్ చౌక్ వరకు 6కిలోమీటర్ల వరకు భారీ ర్యాలీతో రోడ్డుకు ఇరువైపుల భారీ సంఖ్యలో ప్రజలు, శ్రేణులు దారి పొడవునా పలు చోట్ల పూల వర్షం కురిపించడంతో పాటు కోలాటాల ప్రదర్శనలు, నృత్యాలతో డప్పు వాయిద్యాలు, డిజే పాటల నడుమ ర్యాలీకి అపూర్వ స్వాగతం లభించింది. బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) నామినేష్‌కు పత్రం మొదటిసెట్‌ను మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి బి.చెన్నయ్యకు సమర్పించారు. బిఎల్అర్‌తో పాటు అయన సతీమణి బత్తుల మాధవి సైతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారి చెన్నయ్యకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులుమాదిగ, తమ్మడబోయిన అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, క్రికెటర్ జానీ, నాగలక్ష్మి, కొమ్మన నాగలక్ష్మి, రామకృష్ణ, నాయకులు చిలుకూరి బాలు, గోదాల జానకిరాంరెడ్డి, చెరుకూరి కోటేశ్వర్‌రావు(కోటి) తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే

### -గులాభీ శ్రేణులతో భారీ ర్యాలీ..కోలాహలంగా మారిన జన సందోహం

మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త

భారత రాష్ట్రసమితి మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లమోతు భాస్కర్‌రావు నామినేషన్ వేసే ముందుగా స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపులో గల తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద గురువారం ఘనంగా నివాళులర్పించారు. స్థూపాన్ని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. పలువురు కార్యకర్తలు స్థూపం వద్దకు స్వచ్ఛందంగా చేరుకున్నారు. అమరవీరులకు జోహార్లు అర్పించారు. డప్పు వాయిద్యాలు, మహిళా కోలాట బృందంతో పరిసరాలన్నీ కోలాహలంగా మారాయి. జన సందోహంతో దారి పొడడునా క్రిక్కిరిసిపోయింది. స్థూపం వద్ద నుండి టూటౌన్ పోలీస్‌స్టేషన్ సాగర్‌రోడ్డు మీదుగా రాజీవ్‌చౌక్ నుండి హెడ్‌పోస్టాఫీస్ వరకు గులాబి శ్రేణలు భారీగా కదిలారు. దారి పొడవునా వివిధ సామాజిక వర్గాలకు చెందిన నేతలు ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. అదే విధంగా పూలవర్షం కురిపించారు. ప్రజలకు అభివాదం చేస్తూ ఉత్సాహపరిచారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణంతో పాటు వేములపల్లి, వాడపల్లి, మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల నుండి బిఅర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు



పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. నామినేషన్ దాఖలు చేసిన భాస్కర్‌రావు భారత రాష్ట్ర సమితి మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లమోతు భాస్కర్‌రావు ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో గల అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం గులాభీ శ్రేణులతో భారీ ప్రదర్శనగా వెళ్లి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అయన వెంట మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డిసిఎంఎస్ జిల్లా చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, రైతుబంధుసమితి జిల్లా

# కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు..దేశికి నేత కెసిఅర్

మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు..ఏ రాష్ట్రంలో కరువొచ్చినా అదుకునేది కెసిఅరే..దేశానికే కెసిఅర్ పెద్ద దిక్కు అయ్యిండని మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద అశేషమైన జన వాహిని మధ్య ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఅర్ నేతృత్వంలో 24గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 24గంటలు వద్దు..కేవలం 3గంటలు చాలు అనడం, కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్ రాష్ట్రంలో 5గంటలే ఇస్తున్నాం అని చెప్పడం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో అలోచించుకోవాలని సూచించారు.అభివృద్ధి పనులు , సంక్షేమ పథకాల కోసం నిర్విరామంగా కృషి చేస్తోన్నది బిఅర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.ఈ కార్యక్రమంలో రైతుబధసమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డిసిఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎఎంసి చైర్మన్ బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, ఎంపిపిలు నూకల సరళహన్మంతరెడ్డి, బాలాజీనాయక్, పోకల శ్రీవిద్య, లలితహాతీరాం, కుర్రా సైదానాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మండల బిఅర్ఎస్ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పాలుట్ల బాబయ్య, ధనావత్ చిట్టిబాబునాయక్, సర్పంచులు చౌగాని బిక్షంగౌడ్, పాశం నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## శ్రీవెంకటేశ్వర్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావుతో పాటు కుటుంబ సభ్యులు గురువారం నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు చేయించారు. ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకొని అశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో అలయ చైర్మన్ డాక్టర్ శరత్‌బాబు, ఎమ్మెల్యే సతీమణి నల్లమోతు జయ, తనయులు నల్లమోతు చైతన్య, సిద్ధార్థలున్నారు.

## బాల బాలికల బాక్సింగ్, షటిల్, త్రోబాల్ ఎంపిక

మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి 14,17,19 బాల బాలికల బాక్సింగ్, షటిల్, త్రోబాల్ సెలక్షన్స్ గురువారం మిర్యాలగూడలోని క్లియో స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించారు. నల్లగొండ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ టి.ప్రశాంత్, జిల్లా స్కూల్‌గేమ్స్ సెక్రటరీ వాసుదేవరావులు సెలక్షన్‌లో పాల్గొని మాట్లాడుతూ క్రీడా కారులంతా ప్రతిభచాటి ఉన్నతస్థాయికి ఎదగాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నవీన్‌కుఆర్, బ్యాడ్మింటన్ కోచ్ రామకృష్ణ, వెంకటరామిరెడ్డి, సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటరత్నం, వెంకటేవ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో స్వల్ప మార్పులు

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త




ఎన్నికల సంఘం ఈసారి పోలింగ్ బూత్‌లలో స్వల్ప మార్పులు చేసిందని మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్యయాదవ్ తెలిపారు. పట్టణంలోని కెఎన్ఎం డిగ్రీకళాశాలలో గురువారం జరిగిన పివోలు, ఎపివోల శిక్షణలో కొత్తగా వచ్చిన మార్పులను వివరించారు. ఓటు వేయలేని పరిస్థితుల్లో ఉన్న ఓటరుకు సహాయకుడిగా గతంలో పద్దెనిమిదేళ్ల లోపు వారిని అనుమతించే వారు. అప్పుడు వారికి ఇంకు పెట్టివారు కాదు. ఈ సారి మాత్రం ఓటరు సహాయకుడు అదే బూత్ ఓటరై ఉండాలి. తన ఓటు వేసిన తర్వాత మరొకరికి సహాయకుడిగా వెళ్లాలి. ఓటు వేసేప్పుడు ఎడమ చేయి చూపుడు వేలుకు ఇంక పెడుతారు. అతడే సహాయకుడిగా వెళితే కుడి చేత చూపుడు. వేలుకు కూడా ఇంకు పెడతారు. ఒక ఓటరుకు ఒకసారి మాత్రమే సహాయకుడిగా వెళ్లే అవకాశం ఉంటుంది. గతంలో మాక్ పోలింగ్‌ను అరగంట ముందు ఏజెంట్ల సమక్షంలో నిర్వహించే వారు. కాని ఈసారి దాన్ని 90 నిమిషాల ముందు అంటే ఉదయం 5:30 గంటలకు ప్రారంభిస్తారు. ఏజెంట్లు రాకపోతే 16 నిమిషాలు వేచి చూసి బూత్‌లో అందుబాటులో ఉన్న అధికారులే మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. గతంలో బూత్ పరిధిలోని ఓటరే పోలింగ్ ఏజెంటుగా ఉండాలన్న నిబంధన ఉండగా, తాజా నిబంధనల ప్రకారం..నియోజకవర్గ పరిధిలో ఏ ఓటరు అయినా ఏజెంటుగా ప్రజాప్రతినిధులను అనుమతించే వారు కాదు. ఈ సారి సర్పంచ్, వార్డు, సభ్యులు కూడా ఏజెంట్లుగా కూర్చొనే అవకాశం కల్పించారన్నారు.

## మంత్రి నామినేషన్‌కు తరలివెళ్లిన కార్యకర్తలు

**పెన్‌పహాడ్, నవంబర్ 9, ప్రభాతవార్త:**

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు బారీగా తరలివెళ్లారు. దోసపాడు గ్రామం నుండి టీఆర్ఎస్ మండల అద్యక్షులు దొంగరి యుగేందర్, అనంతారం గ్రామం నుండి సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లింగాల గ్రామం నుండి మండల మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా యుగందర్ మాట్లాడుతూ వచ్చి ఎన్నికల్లో



బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీష్‌రెడ్డి, బారీ మెజార్టితో మూడవసారి గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## జనరల్ అబ్జర్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

**సూర్యాపేట, నవంబర్ 9, ప్రభాతవార్త:**



జిల్లాలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్‌గా నియమించిన డా. ఏ కౌసిగన్ ఐఎయస్‌ను స్థానిక వ్యవసాయ మార్కెట్ వసతి గృహం నందు కలెక్టర్, జిల్లా ఎన్నికల అదికారి ఎస్. వెంకట్‌రావు, జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే బికె మర్యాద పూర్వకంగా కలిసి పూల గుచ్చాలను అందచేసి, ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నియోజకవర్గాల పూర్తి సమాచారాన్ని వివరించారు.

## మంత్రి నామినేషన్‌కు తరలివెళ్లిన కార్యకర్తలు

**పెన్‌పహాడ్, నవంబర్ 9, ప్రభాతవార్త:**

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు బారీగా తరలివెళ్లారు. దోసపాడు గ్రామం నుండి టీఆర్ఎస్ మండల అద్యక్షులు దొంగరి యుగేందర్, అనంతారం గ్రామం నుండి సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లింగాల గ్రామం నుండి మండల మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తర లివెళ్లారు. ఈ సందర్భంగా యుగందర్ మాట్లాడుతూ వచ్చి ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీష్‌రెడ్డి, బారీ మెజార్టితో మూడవసారి గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నామినేషన్‌కు తరలివెళ్లిన కార్యకర్తలు

**పెన్‌పహాడ్, నవంబర్ 9, ప్రభాతవార్త:**

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు బారీగా తరలివెళ్లారు. దోసపాడు గ్రామం నుండి టీఆర్ఎస్ మండల అద్యక్షులు దొంగరి యుగేందర్, అనంతారం గ్రామం నుండి సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లింగాల గ్రామం నుండి మండల మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా యుగందర్ మాట్లాడుతూ వచ్చి ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీష్‌రెడ్డి, బారీ మెజార్టితో మూడవసారి గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయం

**జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త**

తుంగతుర్తిలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. గురువారం అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మినరసింహ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అత్యధిక మెజార్టీతో గెలవాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, వీరసోములు, యాదగిరి, నవీన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షునిగా శీలం నారాయణ ఎన్నిక

**నూతనకల్, నవంబర్ 9, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షునిగా శీలం నారాయణను గురువారం ఏక్రగీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం డివిజన్ కార్యదర్శి జలగం యెాగానందం తెలిపారు. ఉపాధ్యక్షుడిగా అనంతుల వెంకన్న, కార్యదర్శిగా గుండగాని మల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా అనంతుల సతీస్, భజన వెంకన్న, గుండగాని వెంకన్న, మద్దెల శ్రీశైలం, లింగాల మల్లేస్, పొదిల రమేష్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తయ్య, సీతారాములు, గుర్రం యాదగిరిగౌడ్, చిర్ర శ్రీనాథ్‌గౌడ్, నాగలింగం, రాములు, లింగయ్య, గుర్రం మల్లయ్య, అంజి, ఏకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ గెలుపు కోసం కృషి చేయాలి: తిరుమలరావు

**నూతనకల్, నవంబర్ 9, ప్రభాతవార్త:**



తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించిన ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యదిక మెజారిటీతో మూడోసారి గెలిపించాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించగా ప్రజలు గాదరి కిషోర్‌కుమార్‌కు బ్రహ్మరథం పట్టారని హర్షం వ్యక్తం చేసి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే ప్రకారం ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో గాదరి కిషోర్‌కుమార్‌కు ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

## చెవిటి మూగ, ఆంధుల ఓటు హక్కులపై ప్రత్యేక తర్ఫీదు

### కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

**సూర్యాపేట, నవంబర్ 9, ప్రభాతవార్త:**




జిల్లాలో అర్హులైన చెవిటి, మూగ అందులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక తర్ఫీదు ఇవ్వనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో చెవిటి, మూగ ఆందులు ఓటు హక్కు వినియోగంపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గంలోని ట్రైనర్స్‌కి ఆందుల బ్రెయిలీ లిపి అలాగే వినికిడి లోపం గల దివ్యాంగ ఓటర్స్ అవగాహన కల్పించడం కోసం మాస్టర్ ట్రైనర్స్ మొగోమి, కె. శ్రీనివాస్‌లతో శిక్షణ ఇవ్వనైనదని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అదికారి జ్యోతి పద్మ, డిఈఓ అశోక్, జగతి కళాశాల ప్రిన్సిపల్ మర్రి మొగోమి, స్కూల్ అసిస్టెంట్ కె. శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వార్షికోత్సవ కూటములు

**పెన్‌పహాడ్, నవంబర్ 9, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఎల్‌జేఆర్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు స్థానిక సంఘ కాపరి గంటేపంగి ఇమ్మానుయేల్ అద్యక్షతన మూడు రోజులుగా నిర్వహిస్తున్న 27వ వార్షికోత్సవ కృతజ్ఞతార్పణ కూటములు గురువారం ముగిసాయి. కూటములలో భాగంగా మూడవ రోజు ముఖ్య ప్రసంగీకులుగా సూర్యాపేట సెంటనరీ బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి డా. రేవప్రభుదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వాక్యోపదేశం చేశారు. ఎల్‌జేఆర్ మెమోరియల్ సంఘం వార్షికోత్స పూటములు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. దేవునికి ప్రధమ స్థానం ఇచ్చి ఆశీర్వాదాలు పొందుకోవాలని తెలిపారు. దేవునికి ప్రధమ స్థాని ఇచ్చి ఆశీర్వాదాలు పొందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం పాస్టర్ అధ్యక్షులు పేరపంగి రాజారత్నం, స్థానిక పాస్టరమ్మ రజిని ఇమ్మానుయేల్, సంఘ అధ్యక్షులు నన్నెపంగ ఇశ్రాయేలు, సెక్రెటరీ మాతంగి రవి, ట్రెజరర్ గుగ్గిల సతీస్, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య, నన్నెపంగ సైదులు, మేకల సమూయేలు, మేకల యోహాను, మేకల మధు, మాతంగి వెంకయ్య, గుగ్గిల్ల విజయ్, సారగ్, కిరణ్, సూర్యాపేట బాప్టిస్ సంఘ సభ్యులు నాగబాబు, జాన్ సుమిత్ర, దానియేల్, మ్యాధ్యూస్, ప్రవీన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు

**పెన్‌పహాడ్, నవంబర్ 9, ప్రభాతవార్త:**



ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో అండర్ 17 అండర్ 14 విభాగంలో నియె రాజకవర్గ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ క్రీడల్లో స్థానంలో నిలిచి ప్రతిభ చాటి బంగారు కప్పును గెలు చుకు న్నారు. ఈ క్రీడల్లో పాల్గొన్న విదా ర్యర్థులు సీహెచ్ మనోజ్, వినయ్, సాం ఖ రాం, ప్రసన్నలు ప్రిన్సిపల్ జి. ప్రమీల్ అబినందించి ఆ కప్పును అందించారు. అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లా కబడ్డీ క్రీడల్లో ఎంపికైనందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి ఉపాద్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వట్టే జానయ్య గెలుపుకోసం ప్రత్యేక ప్రార్థనలు

**పెన్‌పహాడ్, నవంబర్ 09, ప్రభాతవార్త:**



సూర్యాపేట నియోజకవర్గ బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గెలు పొందాలని మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఎల్‌జెఆర్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జానయ్యయాదవ్ మాట్లాడుతూ సంఘం 27వ వార్షికోత్సవ పండగల్లో బాగంగా తన గెలుపు కోసం స్థానిక పాస్టర్ ఇమ్మనియేలు, క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించడం తన గెలుపుకు శుభసూచకమని తెలిపారు. అనంతరం చర్చి పాస్టర్ ఇమానియేల్ ప్రార్థనలో బాగంగా వట్టే జానయ్య యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందాలని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ పట్టణ అద్యక్షులు గందూరి కృపాకర్, కౌన్సిలర్ దరావత్ నీలాబాయి, లింగా నాయక్, కుంబం నాగరాజు, పాస్టర్ జి. ఇమానియేల్, నన్నెపంగ సైదులు, చర్చి అద్యక్షులు ఇజ్రాయిల్, సెక్రెటరీ రవి, రణపంగ శ్రవణ్ అంబేద్కర్, శ్యామసన్, ఒగ్గు వెంకన్న, సేనియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసిఆర్

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసిఆర్ అని తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలంలోని పల్లెపహాడ్ మర్రికుంట తండా, గొల్లగూడెం, దోవోజీనాయక్ తండా, రామోజీనాయక్ తండా, కర్షలగడ్డ తండా, ధర్మారం, కేశ్యాతండా, జామ్లా తండా, పెద్ద తండా, బద్దు దంతా, జాగ్య తండా, బిల్యా నాయక్ తండా, మల్కాపూర్ తదితర గ్రామాలలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు తేజస్వి నిఖిల్ మాట్లాడుతూ .. కాంగ్రెస్ హాయంలో రైతులకు సరైన సమయానికి కరెంటు లేక అనేక అవస్థలకు గురయ్యారని అన్నారు. ఒక రైతు బిడ్డగా ఆలోచించి ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా కరెంటు సమస్యతో ఇబ్బంది పడకూడదని 24 గంటలు రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించిన మహానుభావుడు కేసిఆర్ అని కొనియాడారు. రైతులు పెట్టుబడికి అప్పులు తెచ్చుకోకూడదని పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ప్రతి ఏటా రూ.10వేలను మంజూరు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్‌దేనని తెలిపారు. రైతు కుటుంబం పెద్ద దిక్కుగా కోల్పోతే కుటుంబం ఎక్కడ బజారు పాలవుతుందోనని రైతు బిడ్డగా కేసిఆర్ ఆలోచించి ఐదు లక్షల రూపాయల రైతు భీమాను తీసుకువచ్చారని అన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలను గొంగిడి దంపతులు శివపార్వతుల్ల కంటికి రెప్పలా చూసుకుంటున్నారని తెలిపారు.



ప్రజలు ఏ సమస్య వచ్చిన ఎక్కడ చెప్పాలో అర్థం కాక సతమతమవుతున్నారని భావించిన ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రతి శనివారం ప్రజాదర్బార్ నిర్వహించాచి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుని ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉన్నారని పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసపూరిత మాటలను నమ్మొద్దని, మూడవసారి ఎమ్మెల్యేగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్‌చైర్మన్ బిక్కునాయక్, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ నరిసంహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్, సర్పంచ్‌లు నాంసాని సత్యనారాయణ, బింగి మీనాపాండు, మోహన్‌రెడ్డి, రాములు, సమరసింహారెడ్డి, మంగ్య, శారదా శంకర్‌నాయక్, శ్రీనివాసరెడ్డి, బాలకృష్ణ, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేష్, మండల ఉపాధ్యక్షుడు పనగట్ల రాజనర్సయ్య, యువజన విభాగం ఉపాధ్యక్షుడు పనగట్ల లక్ష్మణ్, సీనియర్ నాయకులు ఎసబోయిన రాజయ్య, కోడూరి ఆంజనేయులు, బాలునాయక్, గ్రామశాఖలు శ్రీధర్‌గౌడ్, రాజు, మాదాపూర్ యూత్ అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి శ్రీకాంత్, సనగళ్ళ సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దొంతుల సతీస్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు సర్వర్, గౌస్ శ్రీధర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల సమక్షంలో మండల కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం పావుకుంట, నర్సాపురం, కుర్రారం, దూదివెంకటాపురం గ్రామాల నుండి బీఆర్ఎస్ ఇతర పార్టీల నుండి ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సుమారు 300 మంది బుధవారం ఆలేరు అసెంబ్లీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. పాముకుంట సర్పంచి చిందం నరసమ్మ, వార్డు సభ్యులు రంగ సంధ్య, జంగ అంబేద్కర్, రంగా ఉపేందర్, వెంకటాపురం సరోజినీ, కొలిపాక బాలమణి, నాయిని ఉప్పలమ్మ, రంగ కనకయ్య, కొలిపాక వెంకట నర్సు, నాయిని మైసయ్యతోపాటు 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా నర్సాపురం నుండి పంజాల జహంగీర్, దుబ్బాసి ప్రశాంత్, ఐరేని సంతోష్, వంశీ గౌడ్, గణేష్, వై.శ్రీను, భాస్కర్ రెడ్డి, రాజు, సిద్ధి రాములు ఇస్తారితో పాటు 100 మంది యువకులు పార్టీలో చేరారు. కుర్రారం గ్రామం నుండి పాల చైర్మన్ పెంటపర్తి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బూర్గు రమేష్, రావుల చంద్రయ్యతో పాటు 86 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా, వెంకటాపురం గ్రామం నుండి క్రియాశీలక కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిర్తి రాజిరెడ్డి, గాడిపల్లి శ్రవణ్‌కుమార్, ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా బొమ్మగాని నరసింహులు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలంఒలని పారుపల్లి గ్రామానికి చెందిన బొమ్మ గాని నరసింహులు రాజాపేట మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా మంగళవారం నియోజకవర్గ అధ్యక్షులు నందరాజు గౌడ్ నియమించడం జరిగింది. నియామక పత్రాన్ని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నందరాజు గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి, కాంగ్రెస్ పీర్ల అభ్యర్థి గెలుపునకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మోటే బాల మల్లేశం, జనపల్లి కొండల్ రెడ్డి, మోత్కుపల్లి కళ్యాణ్, కడారు భాస్కర్, దుర్గ ప్రసాద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాపై 24 గంటలు నిఘా ఉంచాలి

**భువనగిరి, ప్రభాతవార్త :**



నగదు, మద్యం అక్రమ రవాణా జరగకుండా 24 గంటలు కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే పోలీసు అధికారులకు సూచించారు. గురువారం ఆయన ఆలేరులో అంతర్ జిల్లా చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. 24 గంటలు పకడ్బందీ నిఘా ఉంచాలని, ఎలాంటి నగదు, మద్యం అక్రమ రవాణా కాకుండా, ప్రతి వాహనాన్ని చెక్ చేయాలని సూచించారు.

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పైళ్ల శేఖర్‌రెడ్డి

**భువనగిరి, ప్రభాతవార్త :**



ఎన్నికల సమరంలో భువనగిరి నియోజకవర్గానికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి నామినేషన్ పత్రాలను గురువారం ఉదయం నిర్ణయించుకున్న ముహూర్తానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే ఎలిమినేటి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్‌లు ఉన్నారు. నామినేషన్ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ .. భువనగిరి ఖిల్లాపై మూడవ సారి కూడా తానే గులాబీ జెండా ఎగురవేస్తున్నామని తెలిపారు. ప్రజలు తనను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్రంలో కేసిఆర్ మూడవ సారి ముఖ్యమంత్రిగా స్వీకరించి రికార్డు సృష్టించనున్నారని ఆయన అన్నారు.




## ఇంటింటికి బీజేపీ ప్రచార కార్యక్రమం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం గోపాల్‌పూర్, నగయిపల్లి, దత్తాయపల్లి, ఇబ్రహీంపూర్, పలు గ్రామాల్లో బీజేపీ ఆలేరు అసెంబ్లీ అభ్యర్థి పడాల శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగతూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ .. ఆలేరులో కాషాయ జెండా ఎగరడం ఖాయమని, ఈ నియోజకవర్గంలో రెండు సార్లు గొంగిడి సునీతకు అవకాశం ఇచ్చారు. గతంలో కాంగ్రెస్ పార్టీకు, తెలుగుదేశం పార్టీకి ఆలేరు నియోజకవర్గ ప్రజలు గెలిపించారని, ఈ సారి మాత్రం బీజేపీ పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుల ఆకుల రమేష్, ఆకుల సైదులు, మేకల శ్రీనివాస్, దానబోయిన వెంకటేష్, కుమార్, రదకీర్, పరమేష్, మైసయ్య, వేణు, భాను, అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ ద్వారా పాలసీ చేయాలి

**రాజాపేట ప్రభాతవార్త:**




టాటా యాక్సిడెంట్ పాలసీ ద్వారా ముక్కెర్ల యాదగిరి భార్య నామిని అయిన హేమలతకు మంజూరి అయినా రూ.10లక్షల చెక్కును బుధవారం రాజాపేటలో పోస్టల్ శాఖ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పాలసీ చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరిండెంట్ కొండా భూమయ్య, రీజనల్ మేనేజర్ భాస్కర్, సౌత్ జోన్ డీజీఎం గోవింద రాజన్, ఐపిపిబీ బోనిగిరి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ నవీన్, ముఖ్య అతిధిగా రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## -బీర్ల ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

**రాజాపేట ప్రభాతవార్త:**

పదేళ్ల రాచరిక పాలనకు స్వస్తి పలికి అధికారాన్ని మార్చాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. గురువారం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. ఇండియా కూటమి దేశంలో అధికారంలోకి రావాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని, అందులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పార్టీ పొత్తు కుదిరిందన్నారు. కేసీఆర్ పాలనను ప్రజలెవరు మెచ్చడం లేదని అన్నారు. ఆలేరు అభివృద్ధి శూన్యమన్నారు. సేవాపరుడు, పదవి లేకున్నా పేద ప్రజలను ఆదుకుంటున్న ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆలేరు ప్రజలపై ఉందన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రఘునాథపురం మండలం కోసం 400 రోజులు దీక్ష చేస్తే ప్రకటించేలని అసమర్థ ఎమ్మెల్యే మనకు ఉన్నదన్నారు. దీక్షపరులపై కేసులు పెట్టించిన ఆమెని గద్ద దించి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని నూతన మండలం చేయించుకోవాల్సిందేనన్నారు. స్థానిక సమస్యలపై నిరంతరం సిపిఐ పార్టీ పోరాడుతుందన్నారు. ప్రజల డిమాండ్లను పరిష్కరించలేని పాలకులను గద్దె దించాలని ఓటర్లకకు పిలుపునిచ్చారు. మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజల బతుకులు బాగు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన వెంట సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, బొద్దుల ఆదినారాయణ, రచ్చ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగ పెంటయ్య, సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

<u>నేరేడుచర్లటౌన్ నవంబర్ 9 ప్రభాతవార్త</u>

నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఏకాదశి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులచే వేద మంత్రాలతో కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయపూజారి ఇరవంటి శ్రీనివాసశాస్త్రి, వేదపండితులు శ్రీపాదశర్మ, సంతోష్, విష్ణుమూర్తిల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక సుప్రభాతసేవ, పంచామృత సహిత నానాగంధ అన్నదానాభిషేకము, లక్ష పుష్పా ర్చనలను అత్యంత సం ప్రదాయసిద్ధంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించడానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఆలయ ధర్మకర్తలు పాల్వాయి శ్రీనివాసరావు, పాల్వాయి రమేష్‌లు భక్తులకు కావలసి ఏరా ్పట్లను పరిశీలించారు. ఈ



కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, వీరవల్లి శ్రీలత, ఈగా భాగ్యలక్ష్మి, కందిబండ శ్రీనివాసరావు,బొల్లా సుధాకర్, ఉప్పల పుల్లయ ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న ఎమ్మెల్యే శానంపూడి దంపతులు

<u>మేళ్ళచెరువు నవంబర్ 9 ప్రభాతవార్త</u>

స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస ్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును గురువారం హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు దర్శించుకున్నారు. మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, పంచామృ త అభిషేకములు, విశేష అర్చనలు, పూజలు గోత్రనామాలతో జరిపించుకున్నారు. ఆలయ అర ్చకులు, వేదపండితులు ఎమ్మెల్యే దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సర ్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఆలయ



చైర్మన్ వ్రా వెంకటరెడ్డి, కొంకపాక శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి అన్నదాతకు తీరని నష్టం

<u>నేరేడుచర్లటౌన్ నవంబర్ 9 ప్రభాతవార్త</u>

నేరేడుచర్ల మండలంలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి అన్నదాతకు తీరని నష్ట ం వాటిల్లింది. ప్రస్తుత వానాకాలం పంటకు సాగర్ ప్రాజెక్ట్ నుండి నీరు రాకపోవడంతో బావులు, బోర్లు, కుంటలు, చెరువులను ఆధారంగా చేసుకొని చాలీచాలని సాగునీటితో అవస్థలు పడుతూ వరిసాగు చేసిన రైతు లకు పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షంతో పంట నేలకొరిగి అపార నష్టం వాటిల్లింది. వరిపంటకు అవసరమైన సమయంలో వర్షాలు లేక ఇబ్బందులకు గురైన రైతులకు వరి కోతలు ప్రారంభించే దశలో చేతికి వచ్చిన పంట ఆకాల వర్షంతో ఆరుగాలం శ్రమించి పండించిన పంట పడిపోవడంతో పెట్టిన పెట్టుబడులు సైతంవృధా అవుతుండటంతో అన్నదాతలు ఆందోళన వ్యక్త ం చేస్తున్నారు. ఈనెల 2న కురిసిన వర్షానికి మండలంలో సుమారు 3500ఎకరాలు నేలకొరిగినట్లు వ్యవసాయ అధికారులు సర్వే చేసి అంచనా వేశారు. అప్పటి నుండి కురుస్తున్న వర్షాలకు



నేలకొరిగిన పంట రైతులు కోయలేకపోవడంతో గింజ మొలకెత్తడంతో రైతులకు నష్టం వాటిల్లుతుంది. అంతేగాకుండా బుధవారం రా త్రి మండలంలో 13.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.ఈ వర్షాలకు కూడా మండలంలో సుమారు 200 ఎకరాల పంట నేలకొరిగిందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రభుత్వం అకాల వర్షానికి నేలకొరిగిన పంటకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

<u>నేరేడుచర్లటౌన్ నవంబర్ 9 ప్రభాతవార్త</u>

నేరేడుచర్ల మండలంలో అకాల వర్షంతో పంట చేతికి వచ్చే సమయంలో పండిన వరిపంట అంతా నేలపాలైందని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాల ని తెలంగాణ రైతుసంఘం సూర్యాపేట జిల్లా కమిటి సభ్యులు పాతూరు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నేరేడుచర్లలో పడిపోయిన పంట పొలాలను రైతు సంఘం బృందం పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ రైతు ఆరుకాలం కష్టపడి పండించిన పంట మొత్తం పెట్టుబడి పెట్టి తీరాచేతికి వచ్చే సమయంలో నేలపాలవడంతో రైతుకు కన్నీరు మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ నీరు



రాకపోవడంతో వేలాది రూపాయలువెచ్చించి బావులు, బోర్లు వేసుకొని కొద్దో గొప్పో పంట పండిస్తే తీరా చేతికొచ్చే సమయంలో అకాల వర్షంతో పండిన పంట అంతా నేలపాలైందని వెంటనే తెలంగాణ ప్రభుత్వం నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.10వేలు నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. పంటలు పరిశీలించిన వారిలో నాయకులు కొదమగుండ్ల నగేష్, ఎడ్ల సైదులు, గుర్రం ఏసు, పఠాన్‌జానీ, మిరియాల అంజి తదితరులు పాల్గొన్నారు.

# శానంపూడి సైదిరెడ్డి నామినేషన్‌కు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

<u>నేరేడుచర్లటౌన్ నవంబర్ 9 ప్రభాతవార్త</u>

హుజూర్‌నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ దాఖలా చేస్తున్న సందర్భంగా గురువారం నేరేడుచర్లపట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ స్థాయిలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి అనంతరం హుజూర్‌నగర్‌కు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కొణతం సత్యనారాయణరెడ్డి, అరిబండి సురేష్, ఎంపిపి లకమళ్ల జ్యోతిభిక్షం, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు,



మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పేరబోయిన వీరయ్య, గుర్రం మార్కండేయ, చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, అనంతు శ్రీనివాస్, సర్పంచ్‌లు,నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా రమా ఏకాదశి అభిషేకములు

<u>మేళ్ళచెరువు నవంబర్ 9 ప్రభాతవార్త</u>

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యా ణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో గురువారం రమాఏకాదశి సందర్భంగా పంచామృతాభిషేకములు, పారాయణములు, అర్చనలు, హారతులు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో పల్లకీ సేవా ఉత్సవములు, సహస్రనామ అర్చనలు, హారతులు, గుడిసేవలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర ్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూ ్లరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# ఉత్తమ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

<u>హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 9 ప్రభాతవార్త</u>



ఈనెల 30న జరగనున్న హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారీ ్టతో గెలిపించాలని పిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని 223వ బూత్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార ్టీ అధికారంలోకి రాగానే ప్రజలకిచ్చిన వాగా ్దనం ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ఈ ఎన్నికలలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.మొయిన్, అజ్జు, చక్రాల లక్ష్మణ్, భాషా, నాగమణి, లక్ష్మి, నాగేశ్వరరావు, స్వాతి, వీరబాబు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సైదిరెడ్డి గెలుపు కోసం ఇంటింటికి ప్రచారం

<u>హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 9 ప్రభాతవార్త</u>



హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ ్యర్థిగా పోటీ చేస్తున్న శానంపూడి సైదిరెడ్డి అధిక మెజారీ ్టతో గెలవాలని మున్సిపాలీ ్టపరిధిలోని 27వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ ఎరగాని గురవయ్య ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురవయ్య మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే సైదిరెడ్డితోనే సాధ్యమని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అమలు చేసు ్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే సైదిరెడ్డిను అత్యధిక మెజారీ ్టతో గెలిపించాలని కోరారు. ఈ కార ్యక్రమంలో కొత్త ప్రవీణ్, బెల్లంకొండ వికాస్, ఎరగాని ఉపేందర్, సిద్దు, బెల్లంకొండ యశోద, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# 13న కోర్టులకు సెలవు

<u>హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 9 ప్రభాతవార్త</u>

దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 13న హుజూర్‌నగర్ కోర్టులకు సెలవు ప్రకటిస్తూ హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేసినట్లుబార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు తెలిపారు. దీపావళి పండుగ సోమవారం నిర్వహిస్తుండటంతోఆదివారం పండుగ తేదీని మారు ్ప జరిగినట్లు తెలిపారు. కావున సోమవారం కోర్టు వాయిదాలకు హాజరు కావలసిన కక్షిదారులు మంగళవారం హాజరుకావాలని ఈ సందర్భంగా తెలిపారు.

# పోషకాహారాలు తీసుకోవడంతోనే ఆరోగ్యం

<u>హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 9 ప్రభాతవార్త</u>



విద్యార్థులు చిన్నతనం నుండి మంచి పోషకాలు ఉన్న ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటారని పెరల్ ఇంటర్నేషనల్ స్కూల్ సె ్ప షల్ ఆఫీసర్ డిసి ప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ అన్నారు. గురువారం పాఠశాలలోని ప్రీప్రైమరీ విద్యార్థులకు పోషకాహారాల యొక్క ఉపయో గాలను తెలియజేసే కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ నళిని పాల్గొని మాటా ్లడుతూ విద్యార్థులకు జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. ఎటువంటి ఆహారం తింటే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 9 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు గురువారం నామినేషన్లు వేశారు. గురువారం మంచి రోజు కావడంతో ప్రధా న పార్టీల అభ ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. అందులో భాగంగా బిఆర్ఎస్ పార్ట్ ీ తరపున ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైతం సాదా సీదాగా వచ్చి తన నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అలాగే ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పిల్లుట్ల రఘు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి బుధవారం తమ పార్టీ ప్రతినిధితో నామినేషన్ వేయగా శుక్రవారం ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వచ్చి మరోసారి తన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటి వరకు 16 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం 9మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన తెలుపుతూ





అందులో ఒకటి బిఆర్ఎస్, కాంగ్రెస్, ఇండియన్ ఫార్వర్డ్‌బ్లాక్ నుంచి ఆ పార్టీ అభ్యర్థులు శానంపూడి సైదిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పిల్లుట్ల రఘులు ఉండగా కాంగ్రెస్ పార్టీ పేరుతో చిలక కిషోర్‌కుమార్, బిఎస్‌పి నుంచి రాపోలు నవీన్, యుగతులసి పార్టీ నుండి దేశగాని సాంబశివగౌడ్, స్వతంత్ర అభ ్యర్థ ులుగా చీకూరు లీలావతి, పిన్నేని సంపత్‌కుమార్, కర్నాటి వెంకటేశ్వర్‌రెడ్డిలు నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.




# 18 మంది నామినేషన్లు దాఖలు

తిరుమలగిరి 09 ప్రభాతవార్త



తుంగతుర్తి ఎస్సీ రిజర్వేషన్ అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలవడానికి తుంగతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గాదరి కిషోర్‌కుమార్, బిజెపి అభ్యర్థిగా కడియం రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎవరిని ఎంపిక చేయకపోవడంతో వడ్డేపల్లి రవి, భాషపొంగు భాస్కర్, మందుల సామేలు, కొండేటి మల్లయ్య, అద్దంకి దయాకర్ తరపున ఆయన అనుచరులు, మోత్కుపల్లి తరపున ఆయన అనుచరులు నామినేషన్ వేశారు. సిరిపుంగి అరవిందకుమార్, కిరణ్‌కుమార్, సిరిపంజి నరసింహ, ఉడుగు సిద్దార్థ, కడియం సుహాసిని మొత్తం 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. రిటర్నింగ్ అధికారి వెంకటరెడ్డి అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

నేరేడుగుమ్ము 09 ప్రభాతవార్త

దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలునాయక్ నేరేడుగుమ్ము మండలంలోని మొదటగా తులసి ఆలయంలో పూజలు నిర్వహించి తన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాసురాజుపల్లి, గువ్వలగుట్ట, చిన్నమునగల్, పెద్దమునగల్, బుగ్గ తండా, బచ్చాపురం, కొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రూ.2500 మహిళ చేయూత కింద ఇవ్వడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేస్తామని చెప్పారు. దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మీరందరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్



పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య, వెంకటయ్యగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాపానాయక్, బిక్కునాయక్, పెద్దమునగల్ ఎంపిటిసి యుగంధర్‌రెడ్డి, సామని నాయక్, శరత్ నాయక్, బాబురావు, లకన్ నాయక్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి తుంగతుర్తి మరింత అభివృద్ధి

జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త

తుంగతుర్తి ఎమ్మెల్యేగా మూడోసారి ఆశీర్వదించి గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తామని తుంగతుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మినరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తుంగతుర్తిని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. గత పాలకులు చేసిన అభివృద్ధి గత పాలకులు చేసిన అభివృద్ధి శూన్యమని తాను తొమ్మిది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో 600 కోట్లతో హైవేలు, గ్రామాలు, తండాలకు బీటీ రోడ్ల నిర్మాణం చేశామన్నారు. కాళేశ్వరం జలాలతో 1.40 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే దేశానికి ఆదర్శం అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు, రైతు భీమా, దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ లాంటి సంక్షేమ పథకాల పంపిణీకి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి మూడోసారి అత్యధిక



మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని ప్రవంతి, మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్, జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్‌లు సునిత రామలింగయ్య, ఉషారాణి నాగరాజు, ఎంపిటిసి పద్మ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిజెపిని గెలిపిస్తే అభివృద్ధి చేస్తాం

తిరుమలగిరి 09 ప్రభాతవార్త



బిజెపి పార్టీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం తుంగతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో బిజెపి అభ్యర్థి కడియం రామచంద్రయ్యతో నామినేషన్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తుంగతుర్తి నియోజకవర్గానికి రహదారులు, విద్యుత్, ఉచిత బియ్యం సరఫరా వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. కెసిఆర్, కాంగ్రెస్ పార్టీల కుటుంబ పాలన నడుస్తుందని చెప్పారు. బిజెపి అభ్యర్థిని గెలిపించినట్లయితే తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, సంకినేని రవిందర్, కడియం కళ్యాణ్, దీనదయాళ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ మండలంలో ప్రచారం

శాలిగౌరారం 09 ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నారు. 8 గంటలకు మాదారం, 9 గంటలకు ఇటుకలపహాడ్, 10 గంటలకు పెర్క కొండారం, 4 గంటలకు ఊట్కూరు, 5 గంటలకు ఆకారం, 6 గంటలకు వల్లాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏకకాలంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

హుజూర్‌నగర్‌రూరల్

నవంబర్ 9 ప్రభాతవార్త



రైతులకు ఏకకాలంగా రూ.2 లక్షలు రుణ మాఫీ చేసిన ఘనత కాం గ్రెస్ పార్ట ీకే దక్కిందని ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ ్యక్షులు ముస్తఫా అన్నారు. గురువారం పట్టణంలో జరిగిన ఎన్ఎస్‌యుఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎని ్నకల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య, రైతుల సమస్యల పరిష్ ్కారం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. నవంబర్ 30న జరిగేఅసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అధిక మెజార్ట ీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

కొండమల్లేపల్లి 09 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 1వ వార్డులో ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి మెనిఫెస్టోను అందించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర నాయకులు నాయిని మాధవరెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఖైజర్‌ఖాన్, సీనియర్ నాయకులు సుధాకర్, లింగయ్య, ముత్యాలు, బక్కులు, ఎంపిటిసి రాణి రాజునాయక్, వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మల్లేష్, వెంకటయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్యనాయక్, మోహన్ నాయక్, రమేష్ నాయక్, శ్రీనివాస్, ఖదీర్, సేవానాయక్, శివ, అశోక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు బిఆర్ఎస్ బంధుగా మారింది

### ఎఐసిసి స్పోక్స్ పర్సన్ గౌతమ్ సేథ్

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

***నల్లగొండ అర్బన్, నవంబర్ 09, ప్రభాతవార్త:***

ముఖ్యమంత్రి కెసిఆర్ మోసపూరిత హామీలతో ప్రజలను దళితబంధు పేరుతో దళితులను మోసం చేస్తున్నాడని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గురువారం ఎన్జీకళాశాల ఎదుట సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సిఎం కెసిఆర్‌కు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేస్తుండగా అక్కడ ఉన్న పోలీసులు అడ్డుకునే యత్నం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసిసి స్పోక్స్ పర్సన్, భువనగిరి నల్లగొండ పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ గౌతమ్ సేథ్ మాట్లాడుతూ తెలంగాణలో దళిత బంధు పథకం బిఆర్ఎస్ బంధు మారిందని ఆరోపించారు. సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే అందుతాయన్నారు. 12వేల అట్రాసిటి కేసులు నమోదైన దళితులకు న్యాయం జరగడం లేదని వ్యక్తం చేశారు. సోనియా గాంధీ రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ స్కీంలు కచ్చితంగా అమలు అవుతాయని అన్నారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా సిఎం కెసిఆర్ అన్ని విధాలుగా దళితులను మోసం చేస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మందడి శ్రీనివాస్‌రెడ్డి, నంద్యాల వీరబ్రహ్మ నందరెడ్డి, పాండు, జూలకంటి సైదిరెడ్డి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, రాకేష్, శేఖర్‌రెడ్డి, పాదం అనిల్,శేఖర్, జహంగీర్, బాబా సిద్దు, నందిని, శ్రీకాంత్,సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



# మండల ప్రజలందరికీ సేవకుడిగా పని చేస్తా

### .....కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్

### ...ఆరు గ్యారెంటీ పథకం బాధ్యత వహిస్తా

***చందంపేట,9నవంబర్, ప్రభాతవార్త:***

మండలంలో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీ పథకం అమలుకు తాను బాధ్యతవహిస్తానని దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం మండలంలోని గువ్వలగుట్ట, మంగలి తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని గ్రామ గ్రామాన వివరిస్తూ కార్యకర్తలు పని చేయాలని అన్నారు. నాకు బలం, బలగం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేసి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అంబాభవాని లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని, ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ది చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని కృష్ణ,కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు వాంకునావత్ పాపానాయక్, మాజి మార్కెట్ చైర్మన్ ముక్కమల వెంకటయ్య, టిపిసిసి మెంబర్ పిఎసిఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, వాంకునావత్ బిక్కునాయక్, దేవరకొండ మున్సిపాలిటి చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్, దేవరకొండ ఎంపిపి జాను యాదవ్, రైతుబంధు సమన్వయ కమిటి సభ్యులు శ్రీరామదాసు కృష్ణయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఎండి సిరాజ్, గోపి నాయక్,కేతావత్ బొజ్జ నాయక్, మంజునాథ్ నాయక్, బాలు ,శంకర్,సుభాష్ నాయక్, రమేష్, కిన్నెర హరికృష్ణ, వెంకటయ్య, నాగరాజు, లక్ష్మ రాములు నాయక్,మకట్ లాల్,మాజి ఎంపిటిసి సోమని నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిని గెలిపించాలి

### ....బిసినే ముఖ్యమంత్రిని చేస్తా

### ... మంత్రి అనురాగ్ ఠాగూర్

***చండూరు,9నవంబర్, ప్రభాతవార్త:***

తెలంగాణలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని , అధికారం లోకి రాగానే సామాజికవర్గానికి చెందిన వారినే ముఖ్యమంత్రిని చేస్తానని కేంద్ర యువజన క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాగూర్ అన్నారు. గురువారం మునుగోడు అసెంబ్లీ బిజెపి అభ్యర్థి నల్లమల్ల నామినేషన్ కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్న చల్లమల ప్రజల మనిషిగా మీ మద్యన ఉండే ఆయనను గెలిపించాలన్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కెసిఆర్ ప్రభుత్వం తన కుటుంబ బాగోగులే చూసుకుంటు న్నారని, ప్రజలను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.హామీల అమలలులో విఫలం అయ్యారని అన్నారు.రాజగోపాల్‌రెడ్డి చెల్లని చెక్కఅని అన్నారు. ఈ ఎన్నికల్లో కెసిఆర్‌ను ఇంటికి పంపించాలని, బిజెపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే సిసి కోడ్ అమలు చేస్తానని, యువత క్రీడలలో రాణించాలని అన్నారు. అంతకుమందు ఆయన మాజి పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్యగౌడ్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డిలతో కలిసి కృష్ణారెడ్డి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.



# రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చింతల వెంకట్‌రెడ్డి

***చౌటుప్పల్, నవంబర్ 9 ప్రభాతవార్త***

రానున్న ఎన్నికల్లో మునుగడులో కాంగ్రెస్ గెలుపుతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని మునుగోడు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల వెంకట్‌రెడ్డి, కడవేరు వెంకటేశం, కోడి కృష్ణ, జొర్రీగల వెంకటేశం, అమృతం మహేష్, బొమ్మిరెడ్డి రాంమోహన్‌రెడ్డి, గంజి వెంకటేశం, సంతోష్‌లు ఆ పార్టీకి రాజీనామా చేసి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్, నల్ల నరేందర్‌రెడ్డి, చింతల రవీందర్‌రెడ్డి, డిసిసి కార్య దర్శి పల్సం సత్యం, ఎస్‌కె.జానీబాబు, పల్సం శ్రీను, ఆవుల ఏసు, చింతల మహేందర్, ఎండి.అమీర్, వనం మధు, మిర్యాల శ్రీహరి తదితరులున్నారు.






# ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

### ...పల్లా వెంకటయ్య

*దేవరకొండ,9నవంబర్, ప్రభాతవార్త:*



పదే ప్రజల సమస్యలపై నిరంతంరం పోరాడే సిపిఎం అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పల్లా వెంకటయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఎం కార్యా లయంలో సిపిఎం దేవరకొండ మండల కమిటి సమావేశం బిజిలి లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు.సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దళిత గిరిజన కార్మిక వ్యవసాయ రైతాంగ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మతోన్మాద బిజెపి, అవకాశవాద బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని ,లౌకిక సామాజిక పోరాట శక్తులను బలపరచాలన్నారు.అంకిత భావంతో పని చేసే ప్రజా సంఘాల నాయకులను అసెంబ్లీకి పంపితే మేలు జరుగుతుందని బిజెపి , బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని , ప్రజా సమస్యలు పట్టించు కోని అవకాశవాద పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్య కమంలో సిపిఎం మండల సభ్యులు రహీం,పర్వత రెడ్డి, నల్ల శ్రీనివాస్, బుడిగ వెంకటేశం, అంజయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# 1.52లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

***చిట్యాలరూరల్, నవంబర్ 09, ప్రభాతవార్త:***



2023.24 వానాకాలం పటంకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో 1,52,127 మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి వి. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మద్దతు ధరతో ఇప్పటి వరకు 16,126 మంది రైతుల నుండి 1,52,127 మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 125.86కోట్లు జమ చేశామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆయా కేంద్రాల ఇంచార్జిలు ట్యాబ్‌లో వెంటనే నమోదు చేయాలన్నారు. ఆయన వెంట సివిల్ సప్లై ఆర్ఐ లింగస్వామి తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

***డిండి, నవంబర్ 9, ప్రభాతవార్త***

మండలంలోని దిండి, చెరుకుపల్లి, తవకలాపూర్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొలుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ కేంద్రాలను దిండి మండలం కేంద్రంలో తహశీల్దార్ .తిరుపతయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లిలో మండల వ్యవసాయ అధికారి తవక్లాపూర్‌లో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమాలలో డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్, మానిటరింగ్ ఆఫీసర్ సైదులు ,వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఏఈఓ వెంకటేష్, సీఈవో బాల్‌రెడ్డి, పర్వత్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పూజలు

**జాజిరెడ్డిగూడెం 09 ప్రభాతవార్త :** అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. సూర్యాపేట అభ్యర్థిగా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి అభ్యర్థిగా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నామినేషన్ పత్రాలను స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌లను భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మన్నే రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి, మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దేవాలయ చైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్, జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్



సునిత రామలింగయ్య, ఉషారాణి నాగరాజు, ఎంపిటిసి పద్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం: జానారెడ్డి





**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 9 :** బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి విమర్శించారు. గురువారం నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి నామినేషన్ అనంతరం హాలియా పాత ఐటీఐలో ఏర్పాటు చేసిన సభలో కార్యకర్తలకు ఉద్దేశించి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు భూ పంపిణీ, నిరుద్యోగ భృతి, ముస్లింలకు రిజర్వేషన్లు తదితర హామీలను అమలుపరచడంలో విఫలమైందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఈ ప్రభుత్వం కూడా కాళేశ్వరం ప్రాజెక్టు లాగానే కుంగిపోతుందన్నారు. గత 36 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చశానని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ గ్రామాన చేశానని ప్రజలు కూడా తమ హృదయాల్లో అదరించారని ఇదే స్ఫూర్తితో జైవీర్‌రెడ్డికి అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. సోనియా గాంధీ మాట ఇచ్చిన ప్రకారం తెలంగాణ ఇచ్చిందని, అదే విధంగా ప్రజలకు ఇస్తానన్న 6 గ్యారెంటీలు రైతులకు 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 500 గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు ఉన్న మహిళలకు నెలకు 2500, ఇంటి నిర్మాణానికి 5 లక్షలు, రైతు భరోసా 12వేలు, ఎకరానికి రైతుకు 15వేల రూపాయలు అదే విధంగా కౌలు రైతులకు కూడా ఎకరానికి 15వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అమలు పరుస్తుందన్నారు. అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ జానారెడ్డి అభివృద్ధి ఏం చేశాడో వెలుతున్న రోడ్లను, గిరిజనులు, దళితుల ఇండ్లపై ఉన్న పైకప్పులు ఎవరూ ఇచ్చారో ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు. నన్ను అదరిస్తే సేవకుడిగా మీలో ఒకడిగా పని చేస్తానన్నారు. మరియు నామినేషన్ అనంతరం నిడమనూరు నుంచి హాలియా వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కర్నాటి లింగారెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి,యడవల్లి రంగసాయిరెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, గాలి రవికుమార్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, శంకర్‌నాయక్, బొల్లం శ్రీనివాస్, చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, అధ్యక్షులు అంకతి సత్యం, పబ్బు యాదగిరిగౌడ్, బుచ్చిరెడ్డి, కృష్ణానాయక్, విజయేందర్‌రెడ్డి, నూకల వెంకట్‌రెడ్డి, పగడాల నాగరాజు, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రీషుని హుండీ ఆదాయం రూ. 2,07,45,291



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి హుండీలను గురువారం దేవస్థాన కార్య నిర్వహణాధికారి గీతారెడ్డి పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది లెక్కించారు. ఎస్పీఎఫ్ హోంగార్డుల భద్రత నడుమ స్వామి వారి హుండీలను కొండ కింద గల సత్యనారాయణస్వామి వ్రత మండపంలోకి తరలించి లెక్కించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. భక్తుల చేత 33 రోజులలో శ్రీస్వామి వారికి సమకూర్చిన ఆదాయం రూ. 2,07,45,291అని అన్నారు. వీటిలో స్వామి వారి మిశ్రమ బంగారం 96 గ్రాములు, మిశ్రమ వెండి నాలుగు కిలోల 90 గ్రామాలు, విదేశీ కరెన్సీ అమెరికా 644 డాలర్స్, యూఏఈ 125 ధిరామ్స్, ఆస్ట్రేలియా 39 డాలర్స్, కెనడా 25,మలేషియా 68, ఇంగ్లాండ్ 10, ఆదాయం వచ్చినట్టు ఆదాయం అధికారులకు తెలిపారు.

# ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు



**భువనగిరి, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు టోల్‌గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రడెడ్డి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి పోలీసులు పూర్తిగా సహకరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భయంతో అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఇళ్ళపై ఐటీ దాడులు చేయిస్తుందని ఆరోపించారు. దాడులకు కాంగ్రెస్ పార్టీ భయపడేది లేదని, ప్రజలు మార్పును కోరుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొస్తున్నారని అన్నారు.

# చెవిటి మూగ, అంధుల ఓటు హక్కులపై ప్రత్యేక తర్ఫీదు



*శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు*

**సూర్యాపేట, నవంబర్ 9, ప్రభాతవార్త:** జిల్లాలో అర్హులైన చెవిటి, మూగ అందులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక తర్ఫీదు ఇవ్వనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో చెవిటి, మూగ ఆందులు ఓటు హక్కు వినియోగంపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గంలోని ట్రైనర్స్‌కి ఆందుల బ్రెయిలీ లిపి అలాగే వినికిడి లోపం గల దివ్యాంగ ఓటర్స్ అవగాహన కల్పించడం కోసం మాస్టర్ ట్రైనర్స్ మొగోమి, కె. శ్రీనివాస్‌లతో శిక్షణ ఇవ్వనైనదని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అదికారి జ్యోతి పద్మ, డిఈఓ అశోక్, జగతి కళాశాల ప్రిన్సిపల్ మర్రి మొగోమి, స్కూల్ అసిస్టెంట్ కె. శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో జరిగే దోపిడి ఇక ఉండదు



**హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 9 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ ప్రాంతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని చేసిన దోపిడికి వచ్చే ఎన్నికలతో ముగింపు తప్పదని ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల కోసం నామినేషన్ వేసేందుకు హుజూర్‌నగర్ రిటర్నింగ్ కార్యాలయానికి వచ్చి నామినేషన్ వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అరాచక పాలన అంతమొందించడానికి ప్రజలు ఎప్పుడో సిద్ధమయ్యారని, 30న జరిగే ఎన్నికల్లో అది తేటతెల్లం కానుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సునామిలో సిఎం కెసిఆర్‌తోపాటు ఆ పార్టీ చిత్తుగా ఓడిపోయి కొట్టుకు పోవడం ఖాయమన్నారు. మేడిగడ్డ ప్రాజెక్ట్‌లో అవినీతితో కోట్లు ఆర్జించింది కెసిఆర్ కుటుంబం కాదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు హస్తం పార్టీని కోరుకుంటున్నారని 50వేల మెజారీటీతో తన గెలుపు ఖాయమన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో జరిగే రోడ్‌షోలో కర్నాటక ఉప ముఖ్యమంత్రి, పిసిసి ప్రెసిడెంట్ డి.కె.శివకుమార్, ఏపి మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు రఘువీరారెడ్డియాదవ్ పాల్గొంటారని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఈ రోడ్‌షోలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

# జనరల్ అబ్జర్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు



**సూర్యాపేట, నవంబర్ 9, ప్రభాతవార్త:** జిల్లాలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్‌గా నియమించిన డా. ఏ కౌసిగన్ ఐఎయస్‌ను స్థానిక వ్యవసాయ మార్కెట్ వసతి గృహం నందు కలెక్టర్, జిల్లా ఎన్నికల అదికారి ఎస్. వెంకట్‌రావు, జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే బికె మర్యాద పూర్వకంగా కలిసి పూల గుచ్చాలను అందచేసి, ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నియోజకవర్గాల పూర్తి సమాచారాన్ని వివరించారు.